RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :313 మంగళవారం, మార్చి 10, 2026, పేజీలు -20 వెల :5/-

## ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్‌గా సంతోష్

### బాధ్యతలు స్వీకరించిన అధికారి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** గిరిజన సంక్షేమశాఖ నూతన సంచాలకులుగా సంతోష్ బి.ఎం బాధ్యతలు సవీకరించారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సోమవారం సంతోష్ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా విభాగాల అధికారులు, సిబ్బందితో వారి వారి విధులు, పనులను గూర్చి సమీక్ష చేశారు. చేయవలసిన పనులను గూర్చి తనకు విభాగాల వారీగా తెలియజేయాలన్నారు. - మిగతా2లో

## అత్యున్నతంగా యంగ్ ఇండియా

# స్పోర్ట్స్ యూనివర్సిటీ

### క్రీడాశాఖ పై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. యూనివర్సిటీ నిర్మాణాలకు సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించారు. దీనికి సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని సదుపాయాలతో స్పోర్ట్స్ వర్సిటీ నిర్మాణాలు ఉండాలి. ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటేలా చర్యలు తీసుకోవాలి. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియాన్ని ఆధునికీకరించాలి. అదేవిధంగా గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియాన్ని పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. - మిగతా2లో

## ఆర్థిక సంక్షోభంతో తగ్గుతున్న

# పసిడి ధరలు

### బంగారం, వెండి పై స్వల్పంగా తగ్గుదల



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** గత కొద్ది రోజులుగా తగ్గుతూ వస్తున్న బంగారం, వెండి ధరలు సోమవారం మరింత కిందకు వచ్చాయి. అంతర్జా తీయంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ బంగారం, వెండి ధరలు మాత్రం పడిపోతుం డడం నిపుణులకు ఆశ్చర్యం కలిగిస్తోంది . - మిగతా2లో

## వెలుగులోకి సింథటిక్ డ్రగ్స్

### ఈగిల్ ఫోర్స్ దాడుల్లో వెలుగులోకి సంచలన విషయాలు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణలో భారీ సింథటిక్ డ్రగ్స్ రాకెట్‌ను పోలీసులు వెలుగులోకి తెచ్చారు. షాద్‌నగర్‌లో రహస్యంగా మెఫెడ్రోన్ డ్రగ్ తయారీ చేస్తున్న గ్యాంగ్ కార్యకలాపాలను ఈగిల్ ఫోర్స్ దర్యాప్తులో గుర్తించారు. ఈ కేసులో సంచలన విషయాలు బయట పడటం తో పోలీసు శాఖ అప్రమత్తమైంది. దర్యాప్తులో భాగంగా -మిగతా2లో

## నిరుద్యోగులను మోసగించిన

# ప్రభుత్వం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ గాలిలో కలిసింది. అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ అభాసు పాలయ్యింది. రెండున్నరేండ్లు గడుస్తున్నా నోటిఫికేషన్లు ఎండమావిగా మారాయని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత రెడ్డి -మిగతా2లో

## రైతు బంధు పథకం బంద్

# రాహుల్ బంద్ స్టార్ట్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రాష్ట్రంలో రైతు బంధు పథకాన్ని బంద్ చేసి.. కొత్తగా రాహుల్ బంధు పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ తీసుకు వచ్చారని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ఏడాదికి రూ. వెయ్యి కోట్లు పంపడమే రాహుల్ బంధు పథకమని ఆయన అభివర్ణించారు. సంవత్సరానికి రూ.1000 కోట్లు కప్పం కట్టి - మిగతా2లో

## విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యల పై బండి సంజయ్ విమర్శలు

### మూసీ ప్రాజెక్టు కోసం వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్న



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కాలేజీ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు పంపిణీ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం ఈ కీలక ప్రకటన చేయగా, దీనిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఎటు వెళుతున్నాయో అర్థం - మిగతా2లో

## తెలంగాణలో సారా దుకాణాలను తెరవాలి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈరోజు సచివాలయంలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్ చాట్‌లో చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాబోయే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో తాను - మిగతా2లో

## నకిలీ ఆహార పదార్థాల ముఠా పట్టివేత



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** హైదరాబాద్ గచ్చిబౌలిలో పోలీసులు కల్తీ మాఫియా గుట్టురట్టు చేశారు. 5 వేల లీటర్ల కల్తీ వంటనూనె, 5 టన్నుల కల్తీ గోధుమ పిండి స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ.21 లక్షల విలువ చేసే నకిలీ పదార్థాలను సీజ్ చేశారు. గచ్చిబౌలిలోని ఓ - మిగతా2లో


2లో

## వెలుగుమట్ల బాధితులతో

# కవిత ధర్నా

### కవితను అరెస్ట్ చేసిన పోలీసులు

## బీఆర్ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదు.. తేల్చి చెప్పిన తెలంగాణ బీజేపీ చీఫ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)తో ఎలాంటి పరిస్థితుల్లోనూ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు తేల్చిచెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గద్దె దించడానికి ఈ రెండు పార్టీలు కలుస్తాయంటూ వస్తున్న ఊహాగానాలకు ఆయన - మిగతా2లో

## ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్‌గా సంతోష్

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ-ఫైల్స్ పెట్టడం కూడా ప్రారంభించాల న్నారు. విభాగాలవారీగా అధికారులు తమ విధులు, బాధ్యతల గురించి తనకు వివరాలు ఇవ్వాలని, ఆ మేరకు పనులు చేసుకుంటూ వెళ్తామని అన్నారు. గిరిజన సంక్షేమ పథకాలు అన్ని కూడా అడవులలో చివరి మజిలీలో ఉన్న చివరి గిరిజనులకు కూడా చేరేటట్లు ప్రణాళికలు రచించాలని, ప్రత్యేకించి గిరిజనుల ఆరోగ్యం, విద్యావకాశాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గిరిజన సంక్షేమం మీద పూర్తి అవగాహన ఏర్పరచుకుని వారం రోజులలో గిరిజన ప్రాంతాలలో పర్యటించి గిరిజన సమస్యలను, సంక్షేమ అవసరాలను తెలుసుకుని తదనుగుణంగా చర్యలు తిసుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా సంతోష్ బి.ఎం.కి గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు విట్టా సర్వేశ్వర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ బాలు, గిరిజన పరిశోధన సంస్థ సంచాలకులు డా. వి. సముజ్వల, జీసీసీ జీఎం ప్రతాప్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్లు పోచం, శ్రీమతి సంధ్యారాణి తదితర అధికారులు పూల మొక్కలు ఇచ్చి ఆహ్వానించారు. గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సచివాలయానికి వెళ్ళి సంక్షేమ శాఖల స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సబ్యసాచి ఘోష్ గారికి పూల మొక్క ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఆర్థిక సంక్షోభంతో తగ్గుతున్న పసిడి ధరలు

-మొదటిపేజీ తరువాయి

సోమవారం వెండి కేజీకి రూ.5 వేల మేర తగ్గింది. మరోవైపు బంగారం ధర కూడా భారీగా తగ్గింది. సోమవారంఉదయం 10:30 గంటల సమయంలో హైదారాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,61,680కు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే దాదాపు రూ.1960 మేర తగ్గుదల నమోదు చేసింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,200 దగ్గర ఉంది. ముందటి రోజు ధరతో పోల్చుకుంటే రూ.1800 మేర తగ్గింది. మరోవైపు వెండి కూడా భారీ తగ్గుదల నమోదు చేసింది. బుధవారం కిలోకు రూ.5 వేల మేర తగ్గింది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.80 లక్షలుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.90 లక్షలుగా ఉంది. గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

## రైతుబంధు పథకం బంద్ రాహుల్ బంద్ స్టార్ట్

-మొదటిపేజీ తరువాయి

తన పదవిని సీఎం రేవంత్ రెడ్డి కాపాడుకొంటున్నారని ఆరోపించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమేనా అని ప్రశ్నించారు. మూడో పంటకు రైతు బంధు వేయాలన్నారు. కానీ నేటికి మూడో నెల వచ్చిన రైతు బంధు వేయడం లేదని రేవంత్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక కష్టాలు ఉన్న మాట నిజమైతే రూ.లక్షన్నర కోట్లతో మూసి సుందరీకరణ ఎవరు చేయమన్నా రంటూ రేవంత్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. రైతు బంధు మీద దృష్టి పెట్టు అంతేకానీ రాహుల్ బంధు మీద కాదంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలంటించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వికలాంగుల ఇళ్లను సైతం నిర్దాక్షిణ్యంగా కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత ఇల్లు, ఆయన సోదరుడి ఇల్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని.. వాటిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుపై కేటీఆర్ వ్యంగ్య బాణాలు సంధించారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి.. వెయ్యి రోజులు కావస్తున్నా అతీగతీ లేదని విమర్శించారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం, రైతులకు పంట బోనస్, మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

## విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యల పై బండి సంజయ్ విమర్శలు

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ ప్రాధాన్యతలు ఎటు వెళుతున్నాయో అర్థం కావడం లేదని ఆయన మండిపడ్డారు. బండి సంజయ్ తన విమర్శల్లో ప్రధానంగా కాలేజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రస్తావించారు. ఓవైపు వేల కోట్ల ఫీజులు పెండింగ్‌లో ఉన్నాయని, దీని కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే... మరోవైపు, అవేమీ పట్టించుకోకుండా ఉచిత ఈవీ స్కూటర్లు ఇస్తామని వాగ్దానాలు చేయడం ప్రజలను వంచించడమేనని ధ్వజమెత్తారు. దళితులు, గిరిజనులకు పంపిణీ చేయడానికి భూములు లేవని చెబుతున్న ప్రభుత్వం, జర్నలిస్టులు, మూసీ బాధితులకు ఫ్యూచర్ సిటీలో స్థలాలు ఎలా ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని సాకులు చెబుతున్నారని... మరి, మూసీ ప్రాజెక్టు కోసం వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని నిలదీశారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు దోమల బెడద పెరిగిందని... ప్రజలు తమ పని తాము చేసుకుంటున్నా, కాంగ్రెస్ నేతలు దోమల్లా వచ్చి ఇబ్బంది పెడుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణలో సారా దుకాణాలను తెరవాలి

-మొదటిపేజీ తరువాయి

జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈరోజు సచివాలయంలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్ చాట్‌లో చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాబోయే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో తాను ఒక 'బాంబు' పేల్చబోతున్నానని చెప్పారు. గతంలో స్వచ్ఛమైన సారా తాగిన వారు 115 ఏళ్ల వరకు ఆరోగ్యంగా బతికేవారని, కానీ ఇప్పుడు లిక్కర్ తాగి 80 ఏళ్లకే చనిపోతున్నారని ఆయన అన్నారు. శాస్త్రీయంగా చూస్తే సారా ఆరోగ్యానికి హానికరం కాదని ఆయన వాదించారు. అసలు తెలంగాణలో సారాను ఎందుకు నిషేధించారో ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో 'జీరో అవర్'లో ఈ అంశాన్ని లేవనెత్తుతానని, సారా దుకాణాలను మళ్లీ తెరవాలని కోరతాననని చెప్పారు. మధ్యప్రదేశ్, ఒడిశా వంటి రాష్ట్రాల్లో ప్రభుత్వాలే అధికారికంగా సారా దుకాణాలను నడుపుతున్నాయని, అదే తరహాలో తెలంగాణలో కూడా ఎందుకు అమలు చేయకూడదని ఆయన ప్రశ్నించారు.

# అత్యున్నతంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ

-మొదటిపేజీ తరువాయి

క్రీడాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పనపై అధికారులతో చర్చించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చించారు. ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా రాష్ట్రంలో అన్ని సౌకర్యాలతోపాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని సీఎం అన్నారు. గచ్చిబౌలి ఔట్ డోర్ స్టేడియంను పునరుద్ధరించడం తో పాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించారు. డిజైన్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఒలంపిక్స్, కామన్ వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా, ఒలంపిక్స్ లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్ స్టేడియంలను భవిష్యత్ అవసరాలు, శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని అధికారులను ఆదేశించారు. మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేంనరేందర్ రెడ్డి, శాప్ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాస రాజు, శేషాద్రి, ఎండీ సోనీ బాలదేవి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి. కిషోర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వెలుగులోకి సింథటిక్ డ్రగ్స్

-మొదటిపేజీ తరువాయి

దర్యాప్తులో భాగంగా ఎస్సార్ ఇన్నోవేషన్స్ అనే సంస్థ ద్వారా డ్రగ్స్ తయారీలో ఉపయోగించే నిషేధిత రసాయనాలను సరఫరా చేస్తున్నట్టు గుర్తించారు. ముఖ్యంగా మెఫెడ్రోన్ తయారీలో ఉపయోగించే 2 బ్రోమో-4 మెథైల్ ప్రోపియోఫీనోన్ అనే రసాయనంతో పాటు, క్లోఫెడ్రోన్ తయారీలో ఉపయోగించే 3 క్లోరో-1 ఫెనైల్-1 ప్రోపనోన్ అనే కెమికల్స్‌ను సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ఎస్సార్ ఇన్నోవేషన్స్ డైరెక్టర్ షేక్ రఫీ కీలక పాత్ర పోషించినట్టు తెలిసింది. ఇండియా మార్ట్ ద్వారా రాజస్థాన్‌కు చెందిన నిందితులకు ఈ రసాయనాలను సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు. రాజస్థాన్‌కు చెందిన గ్యాంగ్ మూడు విడతల్లో దాదాపు 300 కిలోల రసాయనాలను కొనుగోలు చేసినట్లు సమాచారం. నిందితులు తప్పుడు కంపెనీ పేర్లతో కెమికల్స్ కొనుగోలు చేసి షాద్‌నగర్‌లో అదదె గదిని తీసుకుని అక్కడే డ్రగ్స్ తయారీ చేస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. తయారు చేసిన డ్రగ్స్‌ను తిరిగి రాజస్థాన్‌కు తరలించి విక్రయిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ గ్యాంగ్‌కు రాజస్థాన్‌కు చెందిన గిరీష్ థాపర్ అలియాస్ వీరేంద్ర స్వామి నాయకత్వం వహిస్తున్నాడు. నకిలీ పేర్లతో వ్యవహరిస్తూ డ్రగ్స్ తయారీకి అవసరమైన ముడి సరుకును సేకరించినట్లు పోలీసులు గుర్తించారు. గ్యాంగ్‌లో మనీష్ బిష్ణోయి, మనోజ్ మాథూర్, శిశుపాల్, సుమిత్, రాజు కీలక పాత్ర పోషించినట్టు తెలిసింది. ఈ కెమికల్స్ సరఫరాకు సంబంధించి లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఈగిల్ పోలీసుల సమాచారంతో రాజస్థాన్ పోలీసులు వీరేంద్ర స్వామి, మనీష్ బిష్ణోయిని అదుపులోకి తీసుకున్నారు. వారి విచారణలో షాద్‌నగర్‌లో నడుస్తున్న డ్రగ్ ల్యాబ్ విషయం బయటపడింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నార్కోటిక్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల కేసు నమోదు చేశారు. పోలీసులు మరికొంతమంది నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

# నిరుద్యోగులను మోసగించిన ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

వీటన్నటి పైనా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఎంగడతామని అన్నారు. ఉద్యోగాల కల్పన, హామీలను నిలదీస్తామని అన్నారు. అయితే సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని అర్థం అవుతోందన్నారు. నిరుద్యోగులు రెండున్నరేండ్లుగా కండ్లుకాయలు కాసేలా ఎదురుచూసినా ఫలితం లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం తమను నమ్మించి మోసం చేసిందంటూ నిరుద్యోగులు నిరసనలు వ్యక్తం చేస్తున్నా, ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. హామీ మేరకు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని వేముల డిమాండ్ చేశారు. ఇదిలావుంటే పోలీస్‌శాఖలో తక్షణమే 20 వేల పోస్టులతో ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని 'పోలీస్ ఉద్యోగాల నిరుద్యోగ జేఏసీ' డిమాండ్ చేస్తున్నది. భారీగా నిరసలకు పిలుపునిచ్చింది. భారీ ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను ఇప్పటికే ఆవిష్కరించింది. వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, వయోపరిమితిని 35 ఏండ్లకు పెంచాలని, జీవో 46ను రద్దు చేయాలని, లాంగ్‌జంప్‌ను 3.8 మీటర్లకు తగ్గించాలనే ప్రధాన డిమాండ్లతో నిరసన చేపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పోలీస్ ఉద్యోగార్థులకు అలవిగాని హామీలు ఇచ్చిందని, తీరా అధికారంలోకి వచ్చాక తమను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇదిలావుంటే ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్‌ల కోసం కర్ణాటక తరహాలో ఉద్యమిస్తామని నిరుద్యోగులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. జనరల్ ఉద్యోగాలకు తక్షణం నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 'తెలంగాణ నిరుద్యోగ జేఏసీ' ఆధ్వర్యంలో 13న నిరుద్యోగ మార్చ్ నిర్వహించనున్నారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం విఫలమైనందున నిరుద్యోగ మార్చ్‌కు భారీగా నిరుద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. 13న అసెంబ్లీ ముట్టడితోపాటు, టీజీపీఎస్సీని కూడా ముట్టిస్తామని నిరుద్యోగ జేఏసీ నాయకులు ప్రకటించారు. ఏడాదికి ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో, బడ్జెట్ సమావేశాలలోపు అన్నిశాఖల్లో ఉన్న ఖాళీలతో మరో జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేసారు. 2024 ఆగస్టులో అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ చిత్తు కాగితంలా మారిపోయిందని మండిపడ్డారు. ఆ జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు వస్తాయని ఆశించారని, నోటిఫికేషన్లు ఇవ్వకపోవడంతో కోచింగ్ సెంటర్లలోనే సమయం, డబ్బు వృథా అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడంతో డబ్బులు పంపేందుకు కూడా తల్లిదండ్రులు సంకోచిస్తున్నారని, స్వగ్రామాలకు వెళ్తే తలెత్తుకొని తిరిగే పరిస్థితి లేదని నిరుద్యోగులు వాపోతున్నారు.

# వెలుగుమట్ల బాధితులతో కవిత ధర్నా

-మొదటిపేజీ తరువాయి

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవనంలో వెలుగుమట్ల బాధితులను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటివరకూ బాధితులకు ప్రభుత్వం అండగా లేదని విమర్శించారు. ప్రభుత్వం తరఫున వారికి వైద్య సహాయం కూడా అందలేదన్నారు. అనంతరం ఖమ్మం జడ్పీ కూడలిలో కవిత ఆందోళనకు దిగారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలంటూ ధర్నా నిర్వహించారు. బాధితులతో కలిసి జడ్పీ కూడలిలో రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని సర్ది చెప్పడంతో ఆమె నిరసనను విరమించుకున్నారు. ఈ క్రమంలో ఖమ్మం జిల్లాలోని జడ్పీ సెంటర్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెలుగుమట్ల భూదాన్ యజ్ఞ బోర్డు భూముల నిర్వాసితులతో కలిసి ఆందోళనకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దిగారు. ఈ క్రమంలో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కవితతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్, పలువురు ఆందోళనకారులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఖమ్మం నగరంలో వెలుగుమట్ల ప్రాంతానికి చెందిన భూదాన్ యజ్ఞ బోర్డు భూముల నిర్వాసితులతో కలిసి కవిత సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. అక్కడికి చేరుకున్న అనంతరం కవిత అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ ర్యాలీ అనంతరం నిర్వాసితులు ఖమ్మం జడ్పీ సెంటర్ వద్ద ఆందోళనకు దిగారు. తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. ఆందోళనలో భాగంగా కొంతమంది నిర్వాసితులు రాస్తారోకో నిర్వహించి వాహనాలను అడ్డుకున్నారు. దీంతో జడ్పీ సెంటర్ పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడంతో పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్‌తో పాటు పలువురు నిర్వాసితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కవితను నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆందోళనల నేపథ్యంలో ఖమ్మం జడ్పీ సెంటర్ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టారు.

## బీఆర్ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదు తేల్చి చెప్పిన తెలంగాణ బీజేపీ చీఫ్

-మొదటిపేజీ తరువాయి

ఈ ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం పలువురు బీఆర్ఎస్ నేతలకు ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్.. రెండు పార్టీలూ తెలంగాణను, హైదరాబాద్ నగరాన్ని ఎంఐఎంకు అప్పగిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. ఈసారి ప్రజలు బీజేపీకి అవకాశం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణాన్ని చూపి దేశంలో చమురు కొరత వస్తుందంటూ కాంగ్రెస్ పార్టీ భయాందోళనలు సృష్టిస్తోందని రామచందర్ రావు మండిపడ్డారు. దేశంలో చమురు కొరత వచ్చే అవకాశమే లేదని ఆయన భరోసా ఇచ్చారు. 2014కు ముందు భారత్ కేవలం 16 దేశాల నుంచి ముడి చమురును దిగుమతి చేసుకునేదని, కానీ ప్రధాని మోదీ ముందుచూపుతో ప్రస్తుతం 47 దేశాల నుంచి కొనుగోలు చేస్తున్నారని వివరించారు. ఈ వ్యూహాత్మక ప్రణాళిక వల్లే దేశంలో ఇంధన భద్రత బలంగా ఉందని తెలిపారు. 2005లో నాటి యూపీఏ ప్రభుత్వం ఇరాన్‌కు వ్యతిరేకంగా ఓటు వేయడం వల్లే ఆ దేశం మనకు చమురు సరఫరా నిలిపివేసిందని ఆయన గుర్తుచేశారు.

## నకిలీ ఆహార పదార్థాల ముఠా పట్టివేత

-మొదటిపేజీ తరువాయి

గచ్చిబౌలిలోని ఓ గోదాములో కల్తీ ఆహార పదార్థాలు ఉన్నట్లు సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు. నిత్యావసరాలు కల్తీ చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో కల్తీ నూనెలు, గోధుమ పిండి తయారీ ముఠాను గుర్తించి దాడి చేశారు. కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్న ముఠాను మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు. మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు నిర్వహించిన దాడుల్లో తండ్రీ, కొడుకులను అరెస్టు చేశారు. వట్టినగులపల్లి ఇందిరమ్మ కాలనీలోని శ్రీ జస్నాత్ ట్రేడర్స్ దుకాణం పై ఎస్వోటీ పోలీసులు సోమవారం దాడి చేశారు. గడువు ముగిసిన వివిధ కంపెనీల వంట నూనెలను సేకరించి, సోయాబీన్ నూనెతో కలిపి కల్తీ వంట నూనెను తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అలా తయారైన నూనెను వివిధ ప్రసిద్ధ బ్రాండ్ల పేర్లతో ప్యాక్ చేసి మార్కెట్‌లో అమ్ముతున్నట్లు దాడుల్లో బయటపడింది. అదే విధంగా గడువు తీరిన గోధుమ పిండిని వివిధ ప్రాంతాల నుంచి సేకరించి... 'జస్నాత్ గోల్డ్ చక్కి అట్టా' పేరుతో తిరిగి ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రైడ్‌లో సుమారు 10 లక్షల రూపాయల విలువైన 5,026 లీటర్ల కల్తీ వంట నూనె, 3 లక్షల రూపాయల విలువైన 5,192 కిలోల గోధుమ పిండిని స్వాధీనం చేసుకున్నారు. పెయిటింగ్ మెషిన్, ఆయిల్ ఫిల్టర్ మెషిన్, గోధుమ ఫిల్టర్ మెషిన్‌తో పాటు ఇతర సామాగ్రిని కూడా సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న మొత్తం వస్తువుల విలువ సుమారు 21 లక్షల రూపాయలుగా అంచనా వేశారు.

# గ్యాస్ ధరలు తగ్గించాలి: సిపిఎం నిరసన

- ఆదాని, అంబానీలకు లాభం, పేదలకు భారం: సిపిఎం
- సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 09, తెలంగాణ పత్రిక



సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ తగ్గించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోషం రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు .గతంలో యూపీఏ ప్రభుత్వం హాయంలో 50 రూపాయలు వంట గ్యాస్ ధర పెంచితే ఎన్నికల ప్రచారంలో నరేంద్ర మోడీ గారు లబోదివ మొత్తుకుంటూ 50 రూపాయలు సిలిండర్ ధర పెంచితే పేద ప్రజలు ఎట్లా బతకాలి ఎన్నికలలో ప్రచారం చేస్తూ ఓటు వేసే ప్రతి ఒక్కరూ సిలిండర్కు మొక్కి కాంగ్రెస్కు వ్యతిరేకంగాఓటు వేయాలని అన్నటువంటి నరేంద్ర మోడీ ఈరోజు సిలిండర్ ధర వెయ్యి రూపాయల పైచిలుకు పెంచితే ప్రజలపై భారాలు పడవ దేశం కోసం ధర్మం కోసం అని చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెడుతూ దేశంలో ఉన్నటువంటి ప్రజల సంపాదన దోచుకొని ఆదాని అంబానీలకు అప్పజెప్పడమేనా నీ ధర్మం రోజు.కష్టం చేసుకునే వారి వేతనాలు ఒకపక్క పడిపోతుంటే ధరలు మాత్రం విపరీతంగా పెరిగి ఆకాశానికి అంటుకుంటున్నాయి పేద ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడుతుంది పెరిగిన ధరల వలన వచ్చే ఆదాయం సరిపోక ఆర్థిక ఇబ్బందులతో అప్పులపాలై కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇవేమీ పట్టించుకోకుండా కేవలం బడా పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే విధంగా నిర్ణయాలు చేస్తూ ప్రజా సమస్యలను పక్కదో పట్టించే విధంగా ప్రజల మధ్య చిచ్చులు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుంది బిజెపి ప్రజలను ఎక్కువ రోజులు మోసం చేయలేరు ప్రజలు తిరగబడే సమయం ఆసన్నమైంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజలపై ద్వారాలు వేయకుండా ధరలపై నియంత్రణ నుంచి పెంచిన ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటే ఎల్లారెడ్డి జవ్వాజి విమల జిల్లా కమిటీ నాయకులు శ్రీరాముల.రమేష్ చంద్ర. సిపిఎం జిల్లా నాయకులు మిట్టపల్లి రాజమల్లు ఎలిగేటి రాజశేఖర్ సిరిమల్లె సత్యం. మిగతా రవి.బెజగం సురేష్. ఆడెపురజిత. కుమ్మరి కుంట కిషన్. జిందం కమలాకర్. కోలా శ్రీనివాస్.స్వర్గం శేఖర్. శ్రీరాముల కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 09 ( తెలంగాణ పత్రిక )



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ పట్టణం మార్కండేయ కాలనీ కు చెందిన గంగాదేవి శ్రీనివాస్ దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.భోజన్న పేట గ్రామానికి చెందిన ఆవుల వసంత తమ గ్రామంలో ఇంటి నిర్మాణం చేసుకుంటున్న సమయంలో నిర్మాణ పనులను కొందరు అనుమతి లేదంటూ అడ్డుకుంటున్నారని, ఇంటర్ నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారి కి రాస్తూ విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన సంపూర్ణ తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిందని, బేస్మెంట్ వరకు నిర్మాణం చేసినప్పటికీ మొదటి విడత బిల్లు డబ్బులు రాలేదని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి







- సోలార్ ప్యానల్స్ ఏర్పాటు ద్వారా గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా
- పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 09 ( తెలంగాణ పత్రిక )

పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షప్రజలకు పిలుపునిచ్చారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయం ప్రాంగణంలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీ రెడ్కో) ఆధ్వర్యంలో ప్రజలకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై విశిష్ట ప్రచారం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతి విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కార్బన్ ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో ఈ పథకం పై విస్తృత ప్రచారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కనీసం 10 మంది లబ్ధిదారులు తమ ఇంటి రూఫ్ పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. మూడు కిలో వాట్ల సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం 78,000 సబ్సిడీ అందిస్తుందని, ప్రతి నెల దాదాపు 2000 రూపాయల వరకు విద్యుత్ బిల్లు ఆదా చేయవచ్చని తెలిపారు. సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి పర్యావరణ హితమని మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని సూచించారు. పీఎం సూర్య పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి.జి. ఎన్.పి.డి.సి.ఎల్ ఎస్ఈ వి. గంగాధర్, డీ.ఈ రాజ బ్రహ్మయ్య చారి, రెడ్ కో జిల్లా మేనేజర్ డి. మనోహర్, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల పట్టణంలో 5కే రన్ కార్యక్రమం

- పట్టణ అభివృద్ధిలో భాగంగా పారిశుధ్య నిర్వహణకు ప్రతి పౌరుడు బాధ్యతగా సహకరించాలి: మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ చక్రపాణి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 09, తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం రోజున ఉదయం అంబేద్కర్ కూడలి నుండి బతుకమ్మ ఘాట్ వరకు 5కే రన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. బతుకమ్మ ఘాట్ వద్ద ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధిలో భాగంగా పారిశుధ్య నిర్వహణకు ప్రతి పౌరుడు బాధ్యతగా సహకరించాలని కోరారు. గతంలో సిరిసిల్ల పట్టణం సాధించిన అవార్డులను మళ్లీ సాధించేందుకు ప్రజలందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే చెత్తను తడి చెత్త ను పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ప్రజల సహకారంతో సిరిసిల్ల పట్టణాన్ని స్వచ్ఛమైన, పర్యావరణ హిత పట్టణంగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిల్ సభ్యులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ అధికారులు,పట్టణ ప్రముఖులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



ముధోల్: 09మార్చ్(తెలంగాణ పత్రిక)

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముధోల్ ఎంపీడీవో (ఎఫ్ఏసీ) వీ.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆయా కాలనీలో కొనసాగుతున్న మురికి కాలువల పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలో శానిటేషన్, చెత్తాచెదారం, లేకుండా చూసుకోవాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త ను వేరువేరుగా చేసి గ్రామపంచాయతీ చెత్త ట్రాక్టర్ లోనే చెత్తను వేయాలని సూచించారు. వేసవి కాలదృశ్య తాగునీటి కోసం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.దీంతో కాలనీలో అపరిశుభంగా ఉండకుండా తగు చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని గ్రామపంచాయతీ ఈవో అన్వర్ అలీకి సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు విశ్వంబర్, విష్ణు ఉన్నారు.

## యస్&పిసి సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణా తరగతులు ప్రారంభం



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 9

సోమవారం నుండి 33 మంది సెక్యూరిటీ సిబ్బందికి వారం రోజులపాటు జరుగు 40వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ & ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులను యం. డి జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యస్&పి.సి. ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం నందు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి యం.డి. జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి మాట్లాడుతూ, ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్&పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ పై శిక్షణనివ్వడం జరుగుతుందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్లోని అన్ని అంశాల పై బోధించడం జరుగుతు ందని, అందుకోసం మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్ నుండి ఫ్యాకల్టీని తీసుకోవడం జరుగుతుందని, మనకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన ఉంటే మన తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళేలోపు వారి ప్రాణాలను కాపాడవచ్చు నని, మనం పని చేయు ప్రదేశాలలో అగ్ని ప్రమాదం సంభవించినపుడు వాటిని నివారించి సింగరేణి ఆస్తులను పరిరక్షించాలని, మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధి కై సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాటుపడాలని తెలిపారు.

## బకాయిలు పేరుతో హాల్ టికెట్లు ఆపితే సహించేది లేదు

ముధోల్:09మార్చ్(తెలంగాణ పత్రిక)



ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఫీజు బకాయిల పేరుతో పదోతరగతి విద్యార్థుల హాల్ టికెట్లు ఆపితే సహించేది లేదని ఎన్ఎస్ యూఐ నాయకులు శశి కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల తీరును మార్చుకోవాలని విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేయా లని హెచ్చరించారు. ఫీజులు పేరుతో విద్యార్థులకు హాల్ టికెట్లను ఆపడం అత్యంత దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెండింగ్ లో ఉన్న ఫీజుల విద్యార్థులకు హాల్ టికెట్లను నిరాకరించే అధికారం ఏ పాఠశాల యజమాన్యానికి లేదన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తో ఆడుకోవద్దని హాల్ టికెట్లు వేధింపులకు గురిచేస్తే సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేయాలని కోరారు.

## తుమ్మలపల్లిలో విద్యుత్ ఘాతంతో టిప్పర్ దగ్ధం



చండూర్ తెలంగాణ పత్రిక మార్చి 9

చండూరు : విద్యుత్ ఘాతంతో టిప్పర్ దగ్ధం అయిన ఘటన చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బంగారిగడ్డ నుండి నాంపల్లి వరకు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా టిప్పర్లు మట్టి తరలిస్తున్నాయి. అందులో భాగంగా సోమవారం గ్రామ శివారులో మట్టి అన్‌లోడ్ చేస్తూ డ్రైవర్ ట్రాలీ కిందకు దింపకుండానే పైన ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్‌ను గమనించకుండా టిప్పర్‌ను ముందుకు తీసుకురావడంతో కరెంట్ షాక్ తగిలి మంటలు అంటుకుని టిప్పర్ పూర్తిగా దగ్ధమైంది. కరెంట్ షాక్‌తో అప్పటికే గాయపడిన డ్రైవర్ బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నప్పటికీ కాళ్లు, కడుపు భాగంలో తీవ్రంగా గాయాలు కావడంతో అత్యవసర చికిత్స నిమిత్తం నల్లగొండలోని ఆసుపత్రికి తరలించారు. గ్రామస్తులు ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు.

## కల్లుగీత కార్మికుడు మృతి: కేటీఆర్ పరామర్శ

- మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 09, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు సాయిలి కిషన్ గౌడ్ (39) ఒక నెల క్రితం తాడి చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో ప్రమాదవశాత్తు మోకుజారి తాడి చెట్టు పై నుండి పడిపడి దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనతో కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 12:00 గంటలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లెల్ల గ్రామానికి వెళ్లి మృతుడు సాయిలి కిషన్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. అలాగే మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు కూడా పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 09)

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా సోమవారం దమ్మపేటలో గల పశువుల ఆసుపత్రి నుంచి ఎన్టీఆర్ విగ్రహము వరకు గల ప్రధాన మెయిన్ రోడ్డు వెంబడి డ్రైనేజ్ కాల్వలో మన్ను మేటలు వేసి మురుగు నీరు రోడ్డు లెవెల్ కి పారుతున్న పరిస్థితి పై పంచాయతీ పాలక వర్గం దృష్టి సారించి జేసిబి తో కాల్వలో ఉన్న మన్ను మేటలను తొలగించి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్ కి తరలించారు. ఈ సందర్భంగా పాలక వర్గ సభ్యులు మాట్లాడుతూ రోడ్డు వెంబడి షాపులు నిర్వహిస్తున్న వ్యాపారస్తులు డ్రైన్ పై ఉన్న బిల్లలను తీసి, అడ్డుగా ఉన్న సముదాయాలను తొలగిస్తే డ్రైన్ లను శుభ్రం చేయడానికి సులువు అవుతది అని, తీవ్రమైన కంపు, దోమల వలన వచ్చే మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు, క్యాన్సర్ కారక వాతావరణం నుండి మనలను మనము కాపాడ కలుగుతామని అని తెలియజేశారు. గ్రామాభివృద్ధి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాస రావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, చాట్ల శ్రీను, రూపా రాంబాబు, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, గ్రామస్తులు పండూరి వీరబాబు, తోట మల్లేశ్వరరావు, చిన్నశెట్టి గోపి, పంచాయతీ సిబ్బంది బసవయ్య, విజయ్, సింగ్, గణేష్ తదితరులు ఉన్నారు.

# మదీనాగూడ డివిజన్ ప్రజా సమస్యలపై అధికారులకు బీజేవైఎం రాష్ట్ర నాయకుడు నందనం విష్ణు దత్ వినతిపత్రం

- తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ ఆదేశాలు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చి 09 (తెలంగాణ పత్రిక)




శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదీనాగూడ డివిజన్ హుడా కాలనీ, ఆర్టీసీ కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ నాయకులు అధికారులను కోరారు. కాలనీలో రోడ్ల దుస్థితి, డ్రైనేజీ సమస్యలు, దోమల ప్రబలత, మల్లయ్యకుంట చెరువు పరిసర ప్రాంతాల్లో నెలకొన్న ఇబ్బందులను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులకు వినతిపత్రం సమర్పించారు. బీజేవైఎం రాష్ట్ర నాయకుడు నందనం విష్ణు దత్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి ఉప కమిషనర్‌ను కలిసి కాలనీలలో ఉన్న సమస్యలను వివరంగా తెలియజేశారు. హుడా కాలనీ మరియు ఆర్టీసీ కాలనీలో చాలా కాలంగా రోడ్లు పాడైపోవడం, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా మల్లయ్య కుంట చెరువు పరిసర ప్రాంతాల్లో దోమల సమస్య అధికంగా ఉండటంతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని తెలిపారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీకి కూడా సమస్యలను బీజేపీ నాయకులు ప్రస్తావించారు. సమస్యలను వెంటనే పరిశీలించి అర్జంట్ బేసిస్ పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంబంధిత జిహెచ్ఎంసి అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మదీనాగూడ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు సత్యనారాయణ రాజు, మాజీ కౌన్సిలర్ రమణయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్, అమర్నాథ్ రెడ్డి, పాలం శ్రీనివాస్, వెంకటేష్ ముదిరాజ్, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధి పేరుతో ఎండగట్టిన మల్లయ్యకుంట





- డ్రైనేజీ నీరు, చెత్త డంపింగ్‌తో దుర్వస్థితి ప్రజల భూగర్భ జలాలకు ముప్పు
- ప్రజావాణిలో జిహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు నందనం విష్ణు దత్

రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చి 09(తెలంగాణ పత్రిక)

మదీనాగూడ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ, ఆర్టీసీ కాలనీ ప్రాంతాలకు భూగర్భ జలాలకు నిలయంగా ఉన్న మల్లయ్యకుంట చెరువు అభివృద్ధి పేరుతో ఎండగట్టి నిర్లక్ష్యానికి గురి చేసిన ఘటనపై స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. చెరువు పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టకపోవడంతో ఆ ప్రాంత ప్రజలకు భూగర్భ జలాల కొరత ఏర్పడే ప్రమాదం నెలకొంది. చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ ప్రస్తుతం పూర్తిగా నిరుపయోగంగా మారి అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా డ్రైనేజీ నీరు చెరువులోకి చేరడంతో అక్కడక్కడ మురుగు నీరు నిల్వ ఉండి వీధి కుక్కలకు స్విమ్మింగ్ పూల్‌లా మారిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. చెరువు పరిసర ప్రాంతాల్లో చెత్త డంపింగ్ పెరగడంతో పర్యావరణానికి కూడా తీవ్ర ముప్పు ఏర్పడుతోందని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ సమస్యలు బీజేవైఎం రాష్ట్ర నాయకులు నందనం విష్ణు దత్ దృష్టికి రావడంతో ఆయన స్థానిక నాయకులతో కలిసి మల్లయ్యకుంట చెరువును ప్రత్యక్షంగా పరిశీలించారు. చెరువు పరిసరాల పరిస్థితిని చూసి ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు. అనంతరం జిహెచ్ఎంసీ ఉప కమిషనర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసి చెరువును తక్షణమే శుభ్రపరిచి అభివృద్ధి చేయాలని, డ్రైనేజీ నీరు చెరువులోకి చేరకుండా చర్యలు తీసుకోవాలని, చెత్త డంపింగ్‌ను పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మల్లయ్యకుంట చెరువును పరిరక్షించడం ద్వారా హుడా కాలనీ, ఆర్టీసీ కాలనీ ప్రాంత ప్రజలకు భూగర్భ జలాల సమస్య తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదీనాగూడ డివిజన్ సీనియర్ నాయకులు రమణయ్య, సత్యనారాయణ రాజు, రాజు ముదిరాజ్, పాలం శ్రీనివాస్, అమర్నాథ్ రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, రామ్ మోహన్, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు..

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

చండూర్ తెలంగాణ పత్రిక మార్చి 9

లయన్స్ క్లబ్ ఆఫ్ మునుగోడు ఆధ్వర్యంలో పరిధిలోని పలు పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులు, విద్యార్థినులకు పరీక్షల కోసం ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కమ్మగూడెంలోని గురుకుల బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేశారు. అలాగే సోమవారం రోజున కొంపల్లి, పలివెల, కిష్టాపురం ZPHS హైస్కూల్‌లలోని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 450 ఎగ్జామ్ ప్యాడ్స్‌ను లయన్స్ క్లబ్ ఆఫ్ మునుగోడు అధ్యక్షులు MJF లయన్ నారబోయిన రవి గారు స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, మార్చి 14 నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే విధంగా ఈ ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ మునుగోడు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి టి. మల్లేశం, కొంపల్లి సర్పంచ్ జిడిమాడ్ల నిర్మల నర్సింహ, పలివెల మాజీ సర్పంచ్ గజ్జెల బాలరాజు మ సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు MJF లయన్ నారబోయిన రవి, 1వ వైస్ ప్రెసిడెంట్ లయన్ మిర్యాల వెంకటేశ్వర్లు, 2వ వైస్ ప్రెసిడెంట్ లయన్ అనంత స్వామి గౌడ్, ట్రెజరర్





లయన్ మిర్యాల వెంకటేశం, సభ్యులు లయన్ మిర్యాల శ్రీనివాస్, లయన్ SR వెంకటేశ్వర్లు, లయన్ మిర్యాల మణికంఠ, లయన్ పాల్వాయి చెన్నరెడ్డి, లయన్ యడవల్లి సురేష్ కుమార్, ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# షోషల్ మీడియా రాష్ట్ర ఉత్తమ హాస్యనటుడుగా పల్లె రాములు

- కళాసేవకు గుర్తింపుగా పల్లె రాములుకు దక్కిన గౌరవం

నర్సంపేట మార్చి 9 తెలంగాణ పత్రిక



కళాసేవను నమ్ముకుని వివిధ కార్యక్రమాలు చేపట్టిన పల్లె రాములు అందుకు గుర్తింపుగా అరుదైన గౌరవం దక్కింది. కళారంగంలో తనకంటు ఓ ప్రత్యేగ గుర్తింపును సంపాదించుకుని, తెలంగాణ యాస బాషలతో తనదైన పద్దతిలో పల్లే బతుకులను ప్రపంచానికి చాటిచెప్పుతున్న, పల్లె రాములు తెలంగాణ రాష్ట్ర షోషల్ మీడియా ఉత్తమ హాస్యనటుడుగా ఎంపియ్యారు. ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యపరిచే విషయాలను తనదైన పద్దతిలో వ్యంగ్యంగ వివరిస్తూ తనకంటూ ఓ ప్రత్యేకతను సంపాదించుకన్నారు పల్లే రాములు. పల్లే రాములు యూట్యూబ్ చానల్ పేరుతో తను తీస్తున్న షార్ట్ ఫిలిమ్స్ పల్లేల్లోని జీవన విదానాలు, పద్దతులను కళ్ళకు కట్టినట్టుగా చూపిస్తుంటారు.. ఇది గుర్తించిన శ్రీ వివేకానంద సేవా సమితి నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో భాగంగ పల్లె రాములుకు ఈ అవార్డును ఇస్తున్నట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా పల్లే రాములు మాట్లాడుతూ ఇలాంటి సత్కారాలకు, నా పేరు ప్రతిష్టలకు కారణం తనను అభిమానిస్తున్న తెలుగు ప్రజల అభిమానమే అని అన్నారు. ఈ అవార్డుతో నాకు మరింత బాద్యత పెరిగిందని తెలిపారు. ఇందుకోసం నా వీడియోలు చూస్తున్న ప్రతీ ఒక్కరినీ సాద్యమైనంత వరకు నవ్విస్తూనే ఉంటానని అవార్డు గ్రహీత పల్లె రాములు చెప్పారు.

# బండారి లక్ష్మీ అకాల మరణం తీవ్ర ద్విగ్భాంతికి గురి చేసింది

- ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దండు నర్సయ్య

నర్సంపేట మార్చి 9 తెలంగాణ పత్రిక



దుగ్గొండి మండలం, తిమ్మంపేట గ్రామంలో పొద్దంతా కూలి పని చేసి, సాయంత్రం ఇంటికి చేరుకునేసరికి గుండెపోటుతో అకాల మరణిస్తూ బండారి లక్ష్మీ మరణం తీవ్ర.బాధను కలిగించింది. ఈ బాధాకర సంఘటనపై ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దండు నర్సయ్య తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబాన్ని పోషించేందుకు రోజూ కష్టపడి కూలి పని చేసే ఇంటి పెద్దదిక్కు లక్ష్మీ ఇక లేరనేది ఆ కుటుంబానికి తీరని లోటు. “ఈ రకమైన అకాల మరణాలు మనల్ని ఆలోచింపజేస్తాయి. కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలి“ అని నర్సయ్య పేర్కొన్నారు. లక్ష్మీ భర్త కొమురయ్యతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు.కుల పెద్దలు, దండు రవి నర్సంపేట డివిజన్ కుల ప్రముఖులు మొద్దు రమేష్ పుష్పగుచ్చాలు అర్పించి, నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు డా. దండు రాజేందర్, గాలిబ్ సంపత్, కుమ్మరికుంట్ల రాంబాబు, ఎడ రాజు ముదిరాజ్ దండు రాములు దండు బాలయ్య ముదిరాజ్ ఎడ శంకర్ దండు రాజు గంగరబోయిన నవీన్ దండు రమేష్ దండు సందీప్, అశోక్ నగరం కుల పెద్దలు మొద్దు సాంబయ్య, కుల బంధువులు పిట్టల రాజేందర్, దండు నాగరాజు, ఎడ శంకర్, దండు రాజు, దండు రమేష్, దండు చిరంజీవి ముదిరాజ్ దీక్షకుంట్ల కుల బంధువులు, లక్ష్మీ బంధుమిత్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి





- జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 9

జిల్లాలోని వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమగ్రంగా కల్పించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ములకలపల్లి మండలంలో పర్యటించి ములకలపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, మూకమామిడి లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని అన్ని తరగతి గదులను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధన పరిస్థితులను పరిశీలించారు. అలాగే వంటశాల, భోజనశాల, మరుగుదొడ్లు, ఆహర పదార్థాల నాణ్యత,పాఠశాల ఆవరణలోని పరిశుభ్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతపై ప్రత్యేకంగా ఆరా తీశారు. అనంతరం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఇంటర్ పరీక్షలు పూర్తైన తర్వాత ఏ కోర్సులు చదవాలని భావిస్తున్నారు, భవిష్యత్తులో ఏ లక్ష్యాలు పెట్టుకున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని ఉన్నత విద్యలో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రీఫైనల్ పరీక్షలను కూడా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్న తీరు గమనించి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే పరీక్షలకు సమగ్రంగా సిద్ధం కావాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్లో స్నాక్స్ అందించాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాల గురించి కూడా విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉపయోగిస్తున్న పుస్తకాలను పరిశీలించి వారి రాత సామర్థ్యాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఆర్.ఓ నీటి శుద్ధి కేంద్రాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని, వంట చేసే సమయంలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవడం ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులందరి బాధ్యత అని అన్నారు. వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమర్థంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి ఎంఈఓ సత్యనారాయణ,ఎంపీడీవో ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ అశోక్, పాఠశాలల బోధన బోధనేతర సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి

- ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్
- పెండింగ్ ఫైళ్లు పరిష్కరించాలి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 09, తెలంగాణ పత్రిక



ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో 99రోజుల కార్యక్రమాల అమలు పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ఆయా శాఖల అధికారులతో సోమవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ప్రతి జిల్లా కార్యాలయం, సిరిసిల్ల, వేములవాడ, ఆయా ప్రాంతాల్లోని జిల్లా కార్యాలయాలు, మున్సిపల్, తహసీల్, ఎంపీడీఓ కార్యాలయాల్లో స్వచ్ఛత.. పరిశుభ్రత పనులు పక్కాగా చేయాలని, ఆయా శాఖల అధికారులు, మండల అధికారులు పెండింగ్ ఫైళ్లు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో నిరుపయోగ వస్తువులు, చెత్తాచెదారం ఉండకూడదని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది.

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 09, తెలంగాణ పత్రిక

వేములవాడ అర్బన్ మండలంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటించారు.వేములవాడ అర్బన్ మండలం అనుపురం మారుపాక చీర్లవంచ గుర్రవానిపల్లి, కోడుముంజ గ్రామాల్లో 50 లక్షలతో ఐదు మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణానికి విప్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నాయని తెలిపారు.




## జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన ఇంటర్మీడియట్ పరీక్షలు


- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 9

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా కొనసాగినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ రోజు నిర్వహించిన ఫిజిక్స్ పేపర్1, ఎకనామిక్స్ పేపర్1 పరీక్షలకు జిల్లాలో మొత్తం 37 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ పరీక్షలకు జనరల్, వొకేషనల్ విభాగాలకు కలిపి మొత్తం 9,964 మంది విద్యార్థులు కేటాయించబడగా, అందులో 9,105 మంది విద్యార్థులు హాజరయ్యారు, 859 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు అని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు, తదుపరి రోజు పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తిచేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు సజావుగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లు వెల్లడించారు.

## వైద్య విద్యార్థులకు శరీరం దానం చేసిన ప్రధానోపాధ్యాయుడు





చేగుంట మర్చి 09 (తెలంగాణ పత్రిక )

చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామం.జడ్పీ హెచ్ స్ పాఠశాలలో పని చేస్తున్నా ప్రధానోపాధ్యాయులు.వి. లతంబర్ రావ్ తన శరీరాన్ని దానం చేశారు వైద్య విద్యార్థులకు ఉపయోగపడే విదంగా తన శరీరా న్ని దానం చేసి సమాజానికి ఉపయోగపడే విదంగా ఆదర్శశీగా నిలిచారు ఇంత గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న ప్రధానోపాధ్యాయుడు వి.లతంబర్ రావ్‌ను. ఇబ్రహీం పూర్. పాఠశాల.ఉపాధ్యాయులు అందరు అభినందించారు.

## కొత్త పశువుల ఆసుపత్రి భవనాన్ని నిర్మించండి

- ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కు వినతి పత్రం అందించిన బానోత్ దుర్గప్రసాద్ సర్పంచ్ ఉప సర్పంచ్



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 9

మండల పరిధిలో ఉన్న కొమ్ముగూడెం గ్రామపంచాయతీలో శిధిలవస్థకు చేరుకున్న పశువైద్యశాలని పడగొట్టి కొత్త పశువైద్యశాలను నిర్మించాలని దుర్గా ప్రసాద్ సర్పంచ్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వటం జరిగిందని వారు తెలియజేశారు ఆయన స్పందిస్తూ త్వరలోనే భవనాన్ని కూల్చి కొత్త భవనాన్ని నిర్మించేలాగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారని వారు తెలియజేశారు ఏది ఏమైనా పనికి అతి త్వరగా సిద్ధులవస్థలో ఉన్న శిధిలవస్థలో ఉన్న పశువుల వైద్యశాలను కూల్చి కొత్త పశువుల వైద్యశాల భవనాన్ని నిర్మించుకుంటే వచ్చే వర్షాకాలం సీజన్లో భవనం పడిపోయే పరిస్థితిలో ఉన్నాయని ఈ పరిస్థితి అంతా గమని మార్చి నెలలోనే పాత భవనాన్ని కూల్చి కొత్త భవన్ నిర్మాణ పనులు మొదలు పెట్టాలని వారు ఎమ్మెల్యేను కోరారు.

## ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు

- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజావాణికి 179 దరఖాస్తుల రాక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 09, తెలంగాణ పత్రిక



ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో పెట్టవద్దని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 179 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ శాఖకు53, గృహ నిర్మాణ శాఖకు29, డీఆర్డీఓ 20, సంక్షేమ శాఖకు 14, జిల్లా పంచాయతీ కార్యాలయం, ఎండీ సెస్ 12, ఉపాధి కల్పన శాఖ, వైద్య శాఖ, ఈఈ పీఆర్ కు చొప్పున 04, పౌర సరఫరాల శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు మూడు చొప్పున - 03, విద్యా శాఖ, ఈఈ ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, మిషన్ భగీరథకు రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ఎక్సైజు శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, డీపీఆర్ఓ, పశు సంవర్ధక శాఖ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## కరాటే ఛాంపియన్షిప్‌లో బహుమతులు సాధించిన కిట్స్ విద్యార్థినులు.



కోదాడ, మార్చి09(తెలంగాణ పత్రిక):

కరాటే ఛాంపియన్షిప్ పోటీలో కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు బహుమతులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరు మాళ్ళపల్లి గాంధీ తెలిపారు. కోదాడ లోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిలకలూరి పేటలో ఆదివారం నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలో కరాటే లోని కట విభాగంలో కిట్స్ కళాశాల బీటెక్ మొదటి సంవత్సరం ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదువుతున్న మల్లూరి అంజలి మొదటి బహుమతి గా కరాటే ట్రోఫీ మరియు ప్రశంసా పత్రం అందుకున్నారు.ఇదే కరాటే లోని కట విభాగం లో బీటెక్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చదువుతున్న జోగి రవళి ద్వితీయ బహుమతి మరియు కరాటే లోని కుమితే ( ఫైటింగ్ ) విభాగం లో తృతీయ బహుమతి గా కరాటే ట్రోఫీ మరియు ప్రశంసా పత్రం అందుకున్నారు. కరాటేలో విజేతలుగా బహుమతులు అందుకున్న విద్యార్థిను లను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ చరవాణి ద్వారా అభినందిం చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, వివిధ విభాగాదీపతులు, కరాటే మాస్టర్ మాధవి లత అభినందించారు.

## విద్యుత్ కార్యాలయంలో వినియోగదారుల సదస్సు



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 9.

కరకగూడెం మండలంలోని విద్యుత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు నిర్వహించనున్నట్లు టీజీనపీడీసీల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్.వి.వేణుగోపాల్ చారి తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ మార్పు, వోల్టేజ్ హెచ్చు తగ్గులు, నూతన సర్వీస్ మంజూరు, సర్వీస్ రద్దు తదితర సమస్యల పై వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించ వచ్చని తెలిపారు.ఫిర్యాదులను ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. మణుగూరు సబ్ డివిజన్ పరిధిలోని కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం మండలా లకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన కోరారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ స్కావెంజర్లకు సన్మానించిన ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య




వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 09 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజెర్లు హాలీమ శకుంతల రేణుకాలను అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ప్రధానోపాధ్యాయులు సాంబయ్య సిబ్బంది సన్మానించారు. హెచ్ఎంసాంబయ్య మాట్లాడుతూ పాఠశాల పరిశుభ్రతను కాపాడడంలో స్కావెంజర్ల పాత్ర ఎంతో ముఖ్యమైందని కష్టపడి పని చేయడం వల్లనే పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా వాతావరణం ఉంటేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాస్, నరసింహారెడ్డి, విజయ్ మోహన్, ఖదీర్, రాము, వెంకట్ రెడ్డి, ధనరాజ్ లతో పాటు మహిళా ఉపాధ్యాయులైన అర్చన, నవనీత, అమూల్య, శైలజ,వాణిశ్రీ,జయసుధ, పద్మజ, రేణుక, రాధిక, సిఆర్పి రాజు,జూ.అసిస్టెంట్ మల్లేష్ లు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బందిని ఘనంగా సన్మానించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు





- జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ భూక్య కిషన్
- మెడికల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్

నర్సంపేట మార్చి తెలంగాణ పత్రిక

తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన తేదీకి అనుగుణంగా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేట సూపరింటెండెంట్ డాక్టర్ కిషన్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్ హెచ్ పివి వ్యాక్సినేషన్ ని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేటలో ప్రారంభించారు. ప్రారంభానికి విచ్చేసిన ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ హెచ్ పి వి వాక్సిన్ 14 సంవత్సరాల పైబడిన వారు 15 సంవత్సరాల లోబడిన వారికి ఇస్తామని దీని వలన గర్భస్థ ముఖ ద్వార క్యాన్సర్ రాకుండా ఈ వ్యాక్సిన్ పని చేస్తుందని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన కౌమార దశలో ఉన్న ఆడపిల్లలు తప్పనిసరిగా ఈ వ్యాక్సినేషన్ తీసుకోవడం వలన ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని అన్నారు. వరంగల్ జిల్లాలో 9824 మంది ఉన్నారని తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాల నుసార ప్రకారము ప్రభుత్వా జనరల్ హాస్పిటల్ నర్సంపేట, సీకేఎం, ఎంజీఎం వరంగల్, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట లలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని దశలవారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ వ్యాక్సినేషన్ సేవలు అందిస్తూ రొటీన్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రజలు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్యశాఖ వారి ద్వారా అవగాహన చేసుకొని వ్యాధి నిరోధక టీకాలు తీసు కోవాలని సూచించినారు.తర్వాత అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేటలో దాదాపు 33 మంది సిబ్బందిని ఘనంగా శాలువాలతో సన్మానిస్తూ ప్రశంస పత్రాలను అందించడం జరిగినది. స్త్రీలు మానవ జాతి మనుగడ అభివృద్ధిలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని వారిని గౌరవించడం సమాజాన్ని గౌరవించినట్లేనని కొనియాడినారు. జిల్లా డిప్యూటీ ఇమినైజేషన్ , హెచ్పివి వ్యాక్సిన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ప్రకాష్ ఈరోజు 20 మంది పిల్లలు వ్యాక్సినేషన్ తీసుకోవడం జరిగినదని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నర్సంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కిషన్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ వైద్యాధికారులు డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూమ్ కాలనీ కాదు.. అది మరణాల కొలిమి!

- జగిత్యాల ఇందిరమ్మ అర్బన్ కాలనీలో పేదవాడి బతుకు ఛిద్రం
- ఉపాధి లేక.. ఆకలి తట్టుకోలేక ఇప్పటివరకు 10 మంది బలి
- పట్టణానికి దూరం.. రవాణా భారం..
- వసతుల కరువుతో నరకయాతన



జగిత్యాల ప్రతినిధి, మార్చి 09, (తెలంగాణ పత్రిక):

పేదవాడి సొంతింటి కల నెరవేర్చి, ఆత్మగౌరవంతో బతికించాల్సిన 'ఇందిరమ్మ అర్బన్ డబుల్ బెడ్రూమ్ కాలనీ' నేడు కన్నీళ్ల కాలనీగా మారింది. జగిత్యాల పట్టణ శివార్లలో నిర్మించిన ఈ కాలనీ నివాసితుల పరిస్థితి 'అడవిలో వదిలేసినట్లు' తయారైంది. అధికారులు ఇళ్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారే తప్ప, అక్కడ మనిషి బతకడానికి కావాల్సిన కనీస ఉపాధి, రవాణా సౌకర్యాలను విస్మరించడంతో పేద కుటుంబాలు ప్రాణాలు వదులుతున్నాయి.

**ఆకలి కేకలు.. పెరిగిన ఆత్మహత్యలు:**

పట్టణానికి సుమారు 5 నుండి 8 కిలోమీటర్ల దూరంలో కాలనీ ఉండటంతో, నిత్యం కూలీ పనులకు వెళ్లే వారికి రవాణా ఖర్చులే భారమవుతున్నాయి. సంపాదించిన దానిలో సగం ఆటోలకే పోతుండటంతో పూట గడవని పరిస్థితి నెలకొంది. పని దొరకక, ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాల్లో కలహాలు పెరిగి మానసిక ఒత్తిడితో ఇటీవల పర్వీన్, అనూష, సాగర్ వంటి యువకులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇప్పటివరకు కాలనీలో సుమారు పది మందికి పైగా వివిధ కారణాలతో మరణించడం ఇక్కడి దుస్థితికి అద్దం పడుతోంది.

**చీకటి సామ్రాజ్యం..వసతుల శూన్యం, ప్రజల డిమాండ్**

రాత్రి వేళల్లో వీధి దీపాలు లేక కాలనీ మొత్తం చీకటిమయంగా మారుతోంది. తాగడానికి సురక్షితమైన నీరు అందక, కనీసం అత్యవసర వైద్య సేవలు లేక గర్భిణులు, వృద్ధులు అల్లాడిపోతున్నారు. రవాణా సౌకర్యం లేకపోవడంతో చిన్నపాటి అనారోగ్యం వచ్చినా పట్టణానికి వెళ్లడం గగనమవుతోంది. కేవలం ఇళ్లు కట్టించి ఇవ్వడమే కాకుండా, అక్కడ నివసించే వారికి స్థానికంగా కుటీర పరిశ్రమలు, స్వయం ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే కాలనీ నుండి పట్టణానికి ప్రత్యేక ఆర్టీసీ బస్సు సౌకర్యం, నిరంతర తాగునీటి సరఫరా కల్పించాలని కోరుతున్నారు. చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, లేనిపక్షంలో ఈ మరణాల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ సిద్ది లింగేశ్వర ఆలయం నిర్మాణంలో భక్తులు భాగస్వాములు కావాలి



ఆత్మకూరు: మార్చి 09,( తెలంగాణ పత్రిక)

ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామ శివారులోని చెరువు పరిసర ప్రాంతాలలో నెలకొన్న శ్రీ సిద్ధి లింగేశ్వర ఆలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ వెన్నపురెడ్డి రాజిరెడ్డి వైస్ చైర్మన్ తాటిపర్తి మోహన్ రావు, మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్ లు కోరారు. సోమవారం ఆలయ పనులను చేయిస్తున్న సందర్భంగా కాకతీయులకు పూర్వము నీరుకుల్లా గ్రామ శివారులో 100 దేవాలయాలు ఉండేవని అక్కడ సిద్ధులు తపస్సులు చేసేవారని తరతరాల నుంచి తెలిసిందని అన్నారు ఈ నేపథ్యంలో సిద్ధులు తపస్సు చేసిన ఆనవాలు తో ఇక్కడ లభ్యం అయిందని అన్నారు. శ్రీ సిద్దలింగేశ్వరుడు మహాశివరాత్రి రోజున బయటికి కనపడడంతో తీయడం జరిగిందని తెలిపారు గ్రామస్తులందరూ ఏకమై శ్రీ సిద్దలింగేశ్వర ఆలయ నిర్మాణానికి పూనుకున్నారని వివరించారు ఈ సందర్భంగా కడారి నవనీత్ రావు రఘునాధరావు లు భూమి కొనుగోలుకు విరాళాలు ఇచ్చారని చెప్పారు అలాగే తాటిపర్తి కిషన్ రావు విరాళం ఇవ్వడంతో దేవాలయ నిర్మాణం ప్రారంభించడం జరిగిందని చెప్పారు భూమి పూజ అనంతరం దేవాలయ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నామని వారు వివరించారు బొంపల్లి పుల్లారావు రూ. లక్ష 1116 లు విరాళం అందించారని దేవాలయ నిర్మాణము చురుకుగా పనులు సాగుతున్నాయని వారు వివరించారు శ్రీ సిద్ధి లింగేశ్వర ఆలయ లో దేవ దేవుని కోరిన కోరికలు నెరవేరిన భక్తులు విరాళాలు అందిస్తున్నారని వారు వివరించారు. దేవాలయ నిర్మాణానికి విరాళాలు అందించి భాగస్వాములు కావాలని వారు కోరారు.

# ఆది జాంబవ ధర్మసమాజ్ సంఘం ఆధ్వర్యంలో టీడబ్ల్యూజేఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్యకు ఘన సన్మానం

తెలంగాణ పత్రిక, సూర్యాపేట,మార్చి 9

సూర్యాపేట: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య ను ఆది జాంబవ ధర్మ సమాజ్ సంగం అధ్యక్షుడు పడిదల ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని చర్చి కాంపౌండ్ సర్కిల్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మారుమూల గ్రామం నుండి సూర్యాపేట పట్టణమునకు వచ్చి వివిధ పత్రికలలో గత 23 సంవత్సరాలుగా పనిచేస్తూ నేడు సూర్య సేన పత్రిక సంపాదకులుగా రానిస్తూ తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు పొందిన సంఘం (రిజిస్టర్ నెంబర్: హెచ్ 2843) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గా ఎన్నిక కావడం తన నిబద్ధత, కృషి, పట్టుదల కు నిదర్శనమని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాదిగ యూత్ ఫోర్స్ రాష్ట్ర నాయకులు దుబ్బ రమేష్, పడిదల శేఖర్, కవి సాగర్, బట్టల బన్ను, కనుకు ప్రసాద్ బన్నీ తదితరులు పాల్గొన్నారు.



# గీతంకు వన మహోత్సవ అవార్డు

**– మంత్రి వివేక్ చేతుల మీదుగా అందుకున్న గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ**

పటాన్చెరు నియోజకవర్గం మార్చ్ 9 తెలంగాణ పత్రిక

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గత ఏడాది (2025లో) చేపట్టిన పర్యావరణ స్థిరత్వం, హరిత కార్యక్రమాల నిరంతర నిబద్ధతకు గుర్తింపుగా వన మహోత్సవ అవార్డు 2026తో సత్కరించారు. హైదరాబాదులో జరిగిన కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ యొక్క 2025–26 వార్షిక సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖల మంత్రి జి.వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీ ఎస్ఆర్ వర్మ ఈ అవార్డును అందుకున్నారు. పెద్దయెత్తున మొక్కలు పెంచడం, ప్రాంగణంలో పర్యావరణ హిత అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తున్న సంస్థలకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. గీతం హైదరాబాదు ప్రాంగణం నిరంతరం మొక్కల పెంపకం, పర్యావరణ అవగాహనా సదస్సులు, సమాజాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోంది. తద్వారా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనడానికి, ప్రాంగణంలో ఆ సంస్కృతిని నిరంతరం కొనసాగించేలా ప్రోత్సహిస్తోంది. గీతం హైదరాబాదు




అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, వివిధ స్కూళ్ల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, పలు విభాగాల అధిపతులు తదితరులు ప్రతిష్టాత్మక వన మహోత్సవ అవార్డును అందుకున్నందుకు హర్షం వెలిబుచ్చారు. పర్యావరణ బాధ్యత, స్థిరమైన అభివృద్ధికి విశ్వవిద్యాలయం యొక్క నిరంతర నిబద్ధతకు గుర్తింపుగా వారు అభివర్ణించారు.

# రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు 50వేల కోట్లు కేటాయించాలి

**– జిల్లా సబ్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన బీసీ హక్కుల సాధన సమితి**

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 9:(తెలంగాణ పత్రిక):–

ఈనెల 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న వార్షిక బడ్జెట్లో బీసీలకు 50వేల కోట్లు కేటాయించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. సోమవారం నాడు ఆయన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన 21హామీల్లో ఒక్కటి కూడా అమలు జరగలేదని, ప్రతి బడ్జెట్లో 20000 కోట్లు కేటాయించి ఐదు సంవత్సరాల లో బీసీల అభివృద్ధికి లక్ష కోట్లు ఖర్చు చేస్తామని బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని అనేక వాగ్దానాలు ఇచ్చి ఉన్నారని ఇప్పటికీ మూడు బడ్జెట్లు పూర్తయినా కనీసం 20వేల కోట్లు కూడా కేటాయించలేదని అందువల్ల ఈ బడ్జెట్లో బీసీలకు 50 వేల కోట్లు కేటాయించి బీసీ ఏర్పాటు చేసి ఆదుకోవాలని అన్నారు. ఇటీవల కాలంలో బీసీ కులస్తులపై దాడులు పెరిగిపోతున్నందున బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని పలు సందర్భాల్లో కోరామని అయినప్పటికీ




పాలకులు పెడ చెవిన పెడుతున్నారని, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ నిధులను ఈ బడ్జెట్లో కేటాయించి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని, విదేశాల్లో చదువుకునేందుకు వెళుతున్న బీసీ విద్యార్థిని విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ లను పెండింగ్ లో ఉంచకుండా వెంట వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు దాసరాజు జయరాజు, సత్య ప్రకాష్ నాయుడు, కొమ్రరాజు వెంకట్, పలికే భరత్, గడ్డం సైదులు, రెడ్డపాక సుధాకర్, పాల్గొన్నారు.

# భూదాన్ భూముల పై అసత్య ప్రచారం ఆపాలి

**– మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు**

దమ్మపేట, మార్చి 9, తెలంగాణ పత్రిక.

ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల విషయంలో కొంతమంది నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పేరు లాగుతూ రాజకీయ లాభం పొందాలని ప్రయత్నించడం దురదృష్టకరం. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం వెలుగుమట్ల భూదాన్ భూమి మొత్తం 31.07 ఎకరాలు మాత్రమే ఉంది. కొందరు చెబుతున్నట్లుగా పెద్ద ఎత్తున భూములు మాయమయ్యాయో, ఆక్రమించబడ్డాయో అనే మాటలకు ఎలాంటి ఆధారాలు లేవు. 1955 సంవత్సరంలో భూదాన్ భూములు సేకరించబడి పేదలకు పంపిణీ చేయబడ్డాయి. అప్పటి నుండి ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న వివరాల ప్రకారం ఈ భూమి పరిమాణం 31.07 ఎకరాలుగానే నమోదు అయింది. కానీ ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం నిజాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఏ నాయకుడినైనా, ముఖ్యంగా ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన తుమ్మల నాగేశ్వర రావు, పై ఆరోపణలు చేయాలంటే ముందుగా పక్కా ఆధారాలు ఉండాలి. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం అంటే ప్రజలను మభ్యపెట్టడమే. భూదాన్ భూముల విషయంలో నిజాలు బయటకు వస్తున్న ఈ సమయంలో, కొందరు తమ రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతరులపై బురదజల్లే



ప్రయత్నం చేస్తున్నారు. నిజం ఒక్కటే. వెలుగుమట్ల భూదాన్ భూమి 31.07 ఎకరాలే. అది రికార్డుల్లో స్పష్టంగా ఉంది. అందుకే వాస్తవాలు తెలుసుకోకుండా గొప్ప నాయకుడిపై ఆరోపణలు చేయడం మానేసి, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల కల నెరవేరుతోంది సర్పంచ్ గురుమూర్తి

తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 9

అంకంపాలెం గ్రామపంచాయతీ పరిధిలో అంకంపాలెం గ్రామ శివారు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులైన కూరం రాహేలమ్మ, లక్ష్మడు ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురు మూర్తి, దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్. సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి మాట్లాడుతూ త్వరగా ఇంటి నిర్మాణం జరిగించాలని లబ్ధిదారులకు తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుపేదలైన అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే కార్యక్రమం చేపట్టిందని దీనిని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ ఇంటి బిల్లులు సకాలంలో చెల్లిస్తూ లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంటి నిర్మాణం పూర్తి చేసే




విషయంలో సంపూర్ణ సహకారం ప్రజా ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. కాకా రమేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమని ఇది పేదల ప్రభుత్వమని అర్హులైన నిరుపేదలందరికీ ఇల్లు ఇచ్చే మంచి కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి దిగ్విజయంగా ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి, ఎన్నో ఏళ్ల సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి కి, గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పృధ్వి, వార్డు సభ్యులు కాకా సీత, వల్లెపు వీర్రాజు, నందిగామ గౌతం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎరువులు పురుగు మందులు అధిక ధరలకు అమ్మవద్దు తహసిల్దార్. మాలతి



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మార్చి 9 (తెలంగాణ పత్రిక)

చిన్నశంకరంపేట మండల కేంద్రంతో పాటు గవలపల్లి. మడూర్. ఫర్టిలైజర్ దుకాణాలను తాహసిల్దార్ మాలతీ వ్యవసాయ అధికారి లక్ష్మి ప్రవీణ్. సోమవారం తనిఖీ చేశారు. యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెంద దవద్దని తెలిపారు. యూరియా కావలసినవారు స్లాట్ తో బుక్ చేసుకొని తీసుకోవాలని, ఎరువులు, పురుగు మందులు, అధిక ధరలకు అమ్మ వద్దని దుకాణ యజమానులకు సూచించారు. దుకాణాలలో ఎరువు. మరియు మందుల ధరల పట్టికలను షాపులో ఉంచాలని యజమానులకు సూచించారు. తహసిల్దార్ మాలతి. వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్. రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజు. పాల్గొన్నారు

## వ్యవసాయ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మార్చి 9

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కార్యాలయంలో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. జగిత్యాల నియోజకవర్గం లో మొక్కజొన్న పంట అధిక మొత్తంలో సాగు చేయడం జరిగిందని మొక్కజొన్న పంట కోత దశకు వచ్చినందున రైతులకు ఇబ్బంది లేకుండా,దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ద్వారా మార్క్ ఫెడ్ ఆద్వర్యం లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని కోరగా, వ్యవసాయ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి త్వరితగతిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మార్క్ ఫెడ్ ఆద్వర్యం లో ఏర్పాటు చేయటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు.

## వీణవంక బీసీ కాలనీలో వివో బిల్డింగ్ కు శంకుస్థాపన

**– గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన– రాజేంద్రప్రసాద్..**



వీణవంక ప్రతినిధి, మార్చ్ 9 ( తెలంగాణ పత్రిక).

వీణవంక కేంద్రంలో ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్నా వివో బిల్డింగ్ కు శంకుస్థాపన తో ఎన్నో ఏళ్ల కల, కొన్ని రోజుల్లో సహకారం కాబోతుందని గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన– రాజేంద్రప్రసాద్ ఆనందాన్ని వ్యక్తపరిచారు. వివో బిల్డింగ్ కు హుజురాబాద్ ఉప ఎన్నిక సమయంలో గతంలో శంకుస్థాపన చేసిన పనులు ప్రారంభానికి నోచుకోక, మళ్లీ మార్చి 9 సోమవారం భూమి పూజ చేయడం జరిగింది. వీణవంక ఎస్బిఐ సర్కిల్ కు సమీప దూరంలో బిసి కాలనీలో వి వో బిల్డింగ్ కు శంకుస్థాపనకు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ముఖ్య అతిధులుగా హాజరై, టెంకాయ కొట్టి పండుగ వాతావరణం లో ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేందర్, వార్డు సభ్యులు నీల శ్రీకాంత్, పి ఆర్ ఏ ఈ లోహిత్ రెడ్డి, ఏపీఎం సుధాకర్, గ్రామ కార్యదర్శి యశోద, సీసీలు ఆనంద్, ఘన శ్యామ్ ,3 వివో ల అధ్యక్షురాళ్ళు రోజా రాణి, సంధ్యారాణి, నీల పద్మ, వివోఏ లు రాధా, స్వప్న, పద్మ,మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నాపూర్ గ్రామ అభివృద్ధికి నిధులు కోరిన సర్పంచ్ పొట్ట వత్తిని సతీష్



జగిత్యాల రూరల్,తెలంగాణ పత్రిక,మార్చి09

జగిత్యాల రూరల్ మండలంలోని కన్నాపూర్ గ్రామ సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో పలువురు మంత్రులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ముఖ్య సలహాదారు,రాజ్యసభ సభ్యులు వేమ నరేందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కరీంనగర్ ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కూడా మర్యాదపూర్వకంగా కలిసి కన్నాపూర్ గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయడానికి ప్రభుత్వ సహకారం అందించాలని ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ తెలిపారు.

## వీణవంక జడ్.పి.హెచ్.ఎస్‌లో భార్య జ్ఞాపకార్థం భర్త విద్యార్థులకు నగదు పారి తోషికాలు అందజేత..



వీణవంక ప్రతినిధి, మార్చి 9 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ప్రతి సంవత్సరం మాదిరిగా సోమవారం వీణవంక గ్రామంలో పుట్టిపెరిగి, విద్యుత్ శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్ గా సేవలందించి, రిటైర్డ్ అనంతరం తన భార్య రాయి శెట్టి భూలక్ష్మి జ్ఞాపకార్థం, రాయిశెట్టి రాజ మల్లయ్య ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం మొదటి, రెండవ, మూడవ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు నగదు పారితోషికాలు గా రూ 1000,600,400 లను అందజేయడం జరిగింది. అలాగే తండ్రి, తల్లి లేని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, 15 మంది విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. రాయిశెట్టి రాజ మల్లయ్య మాట్లాడుతూ.. చదువుకున్న పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు పోటీ తత్వం పెంచడానికి, నా భార్య రాయిశెట్టి భూలక్ష్మి జ్ఞాపకార్థం విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయడంజరుగుతుందన్నారు. 1977-78సంవత్సరం పూర్వ విద్యార్థులైన సురోజు శ్రీనివాస్, అల్లంకి సాంబమూర్తి, వారి బృందం వాటర్ ట్యాంకును అందజేయడం జరిగింది. పాఠశాలకు సహకరిస్తున్న పూర్వ విద్యార్థులకు, రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగి రాజమల్లయ్యకు పాఠశాల పక్షాన, హెడ్మాస్టర్ పులి అశోక్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ వసతి గృహాల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను రెన్యువల్ చేసి పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలి.

- బీసీ కమిషనర్ బాల మాయాదేవిని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 9:(తెలంగాణ పత్రిక):-




నల్గొండ జిల్లాలో బీసీ సంక్షేమ శాఖలోని ప్రభుత్వ వసతి గృహాలలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు 2025-2026 సంవత్సరానికి ఇంతవరకు రెన్యువల్ కాలేదు. మరియు11నెలల నుండి జీతాలు రావడంలేదని వెంటనే వారి యొక్క ఉద్యోగాలు రెన్యువల్ చేస్తూ పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇప్పించాలని కోరుతూ ఈరోజు బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయా దేవి ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ వర్కర్లకి 11 నెలల నుండి జీతాలు అందకపోవడంతో వారి యొక్క కుటుంబాలు ఆర్థిక ఇబ్బందు లతో వీధిన పడ్డాయని, కనీసం వారి దినసరి ఖర్చులకు కూడా డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో దయ ఉంచి వెంటనే రెన్యువల్ చేసి పెండింగ్లో ఉన్నటువంటి జీతాలు ఇప్పించి వారికి న్యాయం చేయాలని లింగంగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బోలెపల్లి స్వామి గౌడ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ ఉన్నారు.

## జిపి మహిళా సభ్యులకు అంగన్వాడి ఆరోగ్య సిబ్బందికి సన్మానించిన సర్పంచ్

- జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని

పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చి 9.

పోతంగల్ మండలంలోని సుంకిని గ్రామపంచాయతీ కార్యాలయంలో పోతంగల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సిందే సాజి పటేల్ గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన మహిళ వార్డు మెంబర్లకు అంగన్వాడి టీచర్లకు ఆరోగ్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు గ్రామ పంచాయితీ సిబ్బందికి జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా మణులకు ఘనంగా సన్మానించి జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళకు సంక్షేమ పథకాలను అందిస్తూదన్నారు డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందన్నారు. వివిధ రంగాల్లో పురుషులకన్నా మహిళలకు ఎక్కువ శాతం ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రాణి రుద్రమదేవి కాలం నాటి నుండి నేటి వరకు రాష్ట్రపతి ద్రౌపది మూర్ము మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ



మహిళలకే ప్రాధాన్యత కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ గైక్వాడ్ హనుమంతు సర్పంచ్ సిందే సాజి పటేల్ ఉప సర్పంచ్ చిల్మెవర్ కవిత మాజీ ఎంపీటీసీ హనుమంతరావు పటేల్ గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో విజయ డంకా మోగించిన బియంఎస్ అకాడమీ





- క్రీడాకారులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందజేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 9:(తెలంగాణ పత్రిక):-

ఈరోజు మిర్యాలగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో జరిగిన ఇటీవల హైదరాబాద్ నగరంలో ఉన్న సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం,లో జరిగిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటిల్లో మిర్యాలగూడ లోని బిఎంఎస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు పథకాల మోత మోగించినట్టు శిక్షకుడు మాస్టర్ మధు తెలిపారు. ఇందుకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మ రెడ్డి అకాడమీ కి విచ్చేసి మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ ప్రధానం చేసి క్రీడాకారులను అభినందనలు తెలియజేసారు. ఈ టోర్నమెంట్ లో 2 విభాగల్లో పోటీలు జరగగా అకాడమీ విద్యార్థులు 2విభాగల్లో 69 మంది పాల్గొని 103పథకాలు సాధించినట్లు తెలిపారు, వీటిలో 41బంగారు పథకాలు 42రజతం పథకాలు 20 కాశీస్య పథకాలు ఉన్నట్లు మధు మాస్టర్ తెలిపారు. మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలు మిర్యాలగూడ పట్టణ ప్రజలు మీ పిల్లలను కరాటే స్కూల్లో చేర్పించి మీ పిల్లల ఆరోగ్య అభ్యున్నతికి, ఆడపిల్లల సంరక్షణ కి కరాటే చాలా బాగా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే బిఎల్ఆర్ తెలియజేసారు. ప్రతి ఆడపిల్ల ధైర్యంగా తిరిగేలా చేయడమే తన లక్ష్యమని, నేషనల్ ఇంటర్నేషనల్,సౌత్ ఆసియన్ గేమ్స్, కామన్ వెల్త్, కేలో ఇండియా మరియు డబ్ల్యు కె ఎఫ్ స్థాయి కి తీసుకెళ్తానని, ఇంకా ఎన్నో టోర్నమెంట్లు అదించాలని, మరియు అబోయే రోజుల్లో మలేషయా లో జరగబోయే గేమ్స్ కీ కూడా బి ఎం ఎస్ అకాడమీ నుంచి ఐదు గురు విద్యార్థులు ఎంపికయ్యారని, వారి వివరాలు త్వరలో వెల్లాడిస్తామని మధు మాస్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గిరిజన నాయకులు కొర్ర నాగు నాయక్, మాజీ ఎంపీపీ నందిని రవితేజ, నాగు నాయక్, మాజీ కౌన్సిలర్ లావూరి రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు, సీసీ రోడ్లు ప్రారంభించిన..ఎమ్మెల్యే -ఎమ్మెల్సీ





మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 9:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలోని లబ్ధిదారుల పలు నూతన ఇందిరమ్మ ఇళ్ళను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం పలు సీసీ రోడ్ల పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలో మన మిర్యాలగూడ నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చాము అని అన్నారు. అతి త్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో కూడా 2500 ఇళ్లకు శ్రీకారం చుట్టబోతున్నాము అని అన్నారు. గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్టాన్ని అప్పుల కుప్పగా చేసింది అని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, 200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి అందరి ఆశీస్సులతో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి నిరాజనాలు పలికి అధిక స్థానాల్లో ఆశీర్వధించారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ, మండల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి





- కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 09, తెలంగాణ పత్రిక

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో వివిధ క్రీడలు, రక్షణ, పలు రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను కీర్తిస్తూ చంద్రంపేటకు చెందిన వెల్ది రేఖ మూడు నెలల పాటు శ్రమించి రూపొందించిన నారీశక్తి చీరను కలెక్టర్ ఆవిష్కరించారు.అలాగే తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం(టీడీఎఫ్) ఆద్వర్యంలో వనిత చేయూత.. మహిళా సాధికారత కింద ముస్తాబాద్ మండలానికి చెందిన మహిళలకు కుట్టు శిక్షణ అందించి.. వారికి సర్టిఫికెట్లు, కుట్టు మెషిన్లు కలెక్టర్ చేతుల మీదుగా అపెరల్ పార్క్ లో అందజేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కుట్టు శిక్షణ పొందిన మహిళలు నేర్చుకున్న మెళకువలు ఉపాధి పొందడంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థికంగా నిలదొక్కు కోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, చేనేత జౌళి శాఖ ఏడీ సంతోష్, టీడీఎఫ్ అధ్యక్షుడు మట్టా రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ది కేరళ స్టోరీ 2 ప్రత్యేక ప్రదర్శన

**– మహిళా శక్తికి అంకితంగా ప్రసాద్స్ ఐమ్యాక్స్‌లో అవగాహన కార్యక్రమం**

హైదరాబాద్, మార్చి 9:(తెలంగాణ పత్రిక)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల ఆత్మవిశ్వాసం, ధైర్యం, సమాజంలో వారి ప్రాధాన్యతను గుర్తు చేస్తూ హైదరాబాద్ నగరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల సాధికారత, అవగాహన మరియు ఐక్యతకు ప్రాధాన్యతనిస్తూ ప్రముఖ సినీ థియేటర్ అయిన ప్రసాద్స్ ఐమ్యాక్స్‌లో ది కేరళ స్టోరీ 2, సినిమా ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం మహిళల శక్తిని, వారి ఆలోచనలను, సమాజంలో వారి పాత్రను గౌరవించే లక్ష్యంతో నిర్వహించబడింది. మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై అవగాహన కల్పించడం, మహిళల్లో ధైర్యాన్ని పెంపొందించడం, సమాజంలో సమాన హక్కుల కోసం పోరాటానికి ప్రేరణనివ్వడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి బీజేపీ నాయకురాలు మెఘా రాణి ప్రధాన ప్రాయోజకురాలిగా వ్యవహరించగా, ప్రముఖ వ్యాపార సంస్థ బ్రిల్లికా లైట్స్ ప్రతినిధి జ్యోతి అగర్వాల్ సహ ప్రాయోజకురాలిగా ఉన్నారు. మహిళల అభివృద్ధి, సమాజంలో వారి గౌరవ స్థానం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని వారు పేర్కొన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో దీపాలి సింగ్, హిమాంశి మిట్టల్, తానియా అగర్వాల్, గీత స్వచ్ఛందంగా ముందుండి బాధ్యతలు చేపట్టారు. మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ కార్యక్రమం ద్వారా మహిళలలో చైతన్యం



పెంచడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మహిళలు మాట్లాడుతూ, మహిళా దినోత్సవం సందర్భంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారు పేర్కొన్నారు. మహిళల ధైర్యసాహసాలను గౌరవిస్తూ, సమాజంలో వారి స్వరాన్ని బలంగా వినిపించే దిశగా ఈ ప్రత్యేక సినీ ప్రదర్శన ఒక చైతన్య వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం మహిళల ఐక్యతను, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయడంలో సహాయపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో యునైటెడ్ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫర్ మైనారిటీస్ క్యాలెండర్ ఆవిష్కరణ





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 09, తెలంగాణ పత్రిక

యునైటెడ్ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫర్ మైనారిటీస్ సిరిసిల్ల జిల్లా విభాగానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ గరిమా అగర్వాల్ ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మైనారిటీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కార్యాలయాల్లో ముస్లిం ఉద్యోగులు ప్రార్థనలు (నమాజ్) నిర్వహించుకోవడానికి ప్రత్యేక గది లేదా స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ అభ్యర్థనపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న యునైటెడ్ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫర్ మైనారిటీస్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ షేక్ నిజార్ అహ్మద్ మాట్లాడుతూ.. మైనారిటీ ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని, అందరూ ఐక్యతతో ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అహ్మద్ అబ్దుల్ రసూల్, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ షఫియుద్దీన్, అసోసియేట్ ప్రెసిడెంట్ సయ్యద్ కరీం సాహెబ్, కోశాధికారి మిర్జా సమీ ఉల్లా బేగ్, ఉపాధ్యక్షులు షరీఫ్ మొహియుద్దీన్, నజీర్ అహ్మద్, అయూబ్ ఖాన్,సంయుక్త కార్యదర్శులు మొహమ్మద్ ఆజం, మిర్జా ఫసాహత్ అలీ బేగ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వాలి మహమ్మద్, మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆయేషా తలత్, ప్రెస్ సెక్రటరీ అహ్మద్ పాషా, ఐటి సెక్రటరీ మొహమ్మద్ జకీర్, స్పోర్ట్స్ సెక్రటరీ మొహమ్మద్ ఫయాజుద్దీన్, ఈసీ సభ్యులు సయ్యద్ సర్వర్ మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# నర్సంపేటకు 95 లక్షల రూపాయల సబ్సిడీ యంత్ర పరికరాల మంజూరు

**– వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు**

నర్సంపేట మార్చి 9 తెలంగాణ పత్రిక

వ్యవసాయ అధికారి కార్యాలయం, నర్సంపేటలో, నర్సంపేట నియోజకవర్గ స్థాయిలో, వ్యవసాయ యాంత్రీకరణ పథకం ఎస్ఎంఎమ్ 2025-26లో భాగంగా, 6గురి రైతులకు రోటవేటర్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, నర్సంపేట శాఖమూరి హరిబాబు పంపిణీ చేశారు. హరిబాబు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ," రోటోవేటర్లు పొందిన రైతులు ఇట్టి పనిముట్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వం, ఎన్నో సంవత్సరాలుగా వ్యవసాయ యంత్ర పరికరాలు సబ్సిడీ పైన రైతులకు అందించడం నిలిపివేసింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, వ్యవసాయ యంత్ర పరికరాల సబ్సిడీ పథకాన్ని పునరుద్ధరించింది. దానిలో భాగంగా సోమవారం రోజు 3 లక్షల రూపాయల లబ్ధికి సంబంధించిన 6 మంది రైతులకు యంత్ర పరికరాలు సబ్సిడీ పైన అందించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, మొత్తం నియోజకవర్గ రైతులకు గాను 95 లక్షల రూపాయల విలువగల సబ్సిడీ యంత్ర పరికరాలను ప్రభుత్వం కేటాయించింది. సోమవారం రోజు వరకు 23 లక్షల రూపాయలు రాయితీ విలువ గల యంత్ర పరికరాలను



నియోజకవర్గ రైతులకు సబ్సిడీ పైన అందించడం జరిగింది. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి & ప్రభుత్వం అన్ని విధాల నియోజకవర్గ రైతులకు సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తుంది. అని అన్నారు. కార్యక్రమంలో, నర్సంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు, కే దామోదర్ రెడ్డి, ఆరు మండలాల వ్యవసాయ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ పథకాన్ని అందరూ ఉపయోగించుకోవాలి

**– పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్దార్థ రెడ్డి**

ఏటూరునాగారం, ఐటిడిఎ (ములుగు) మార్చి 09 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

పీఎం విశ్వకర్మ పథకాన్ని అర్హులందరూఉపయోగించుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవన్‌లో ఇ డి సి ర్యాంప్ అధ్వర్యం లో పీఎం విశ్వకర్మ పథకంపై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్దార్థరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ వృత్తులు నిర్వహించే కార్మికుల సంక్షేమం మరియు ఆర్థికాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం విశ్వకర్మ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకం ద్వారా వడ్రంగులు, కంసాలులు, కుంచెవారు, దర్జీలు, నాయీలు, మట్టి పనివారు తదితర సంప్రదాయ వృత్తిదారులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఆధునిక పనిముట్లు మరియు ఆర్థిక సహాయం ఈ పథకం ద్వారా అందించబడుతుందని స్పష్టం చేశారు. అర్హులైన వృత్తిదారులకు ఈ పథకం ద్వారా తక్కువ వడ్డీతో రూ. 1లక్ష వరకు రుణ సదుపాయం అందించడం జరుగుతుందని, శిక్షణ సమయంలో భృతి, ఉచిత



టూల్‌కిట్‌అందించబడుతుందని పేర్కొన్నారు.సంప్రదాయ వృత్తిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని తమ వృత్తులను అభివృద్ధి చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అశోక్ మరియు ఈడీసీ మేనేజర్ విక్రమ్,జూనియర్ అసిస్టెంట్ రామేందర్ తధితరులు పాల్గొన్నారు.

# రుద్రూర్ గ్రామ పంచాయతీలో ఘనంగా మహిళా దినోత్సవం

**– సేవా రంగంలో మహిళల పాత్ర అభినందనీయం: సర్పంచ్ సునీత చంద్రశేఖర్**



రుద్రూర్, మార్చి 9 (తెలంగాణ దినపత్రిక):

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రుద్రూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళలకు ఘన సన్మానం జరిగింది. గ్రామ సర్పంచ్ సునీత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో సేవలందిస్తున్న మహిళా ఉద్యోగులను, ముఖ్యంగా ఆశా వర్కర్లు మరియు ఏఎన్ఎంలను పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని కొనియాడారు. నిరంతరం ప్రజల ఆరోగ్య రక్షణలో నిమగ్నమై ఉండే ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు మరియు ప్రభుత్వ ఉద్యోగినులు చూపుతున్న సామాజిక బాధ్యత ఎంతో అభినందనీయమని, వారు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.తమ సేవలను గుర్తించి సముచిత గౌరవం కల్పించినందుకు ఆశా వర్కర్లు మరియు ఏఎన్ఎంలు సర్పంచ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మరింత ఉత్సాహంతో విధి నిర్వహణలో తాము ముందుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో



చండూర్ తెలంగాణ పత్రిక మార్చి 9

చండూరు మున్సిపాలిటీ చైర్మన్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మల్లేశం, ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదవ రోజు రన్ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, పాల్గొని ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు, phc సిబ్బంది ఎమ్మార్వో,ఎండిఓ,ఆఫీస్ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు. మున్సిపల్ అధికారులు,సిబ్బంది యువకులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 10వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



తెలంగాణ పత్రిక: మార్చ్ 9. బోధన్ మండలం:

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో సోమవారం కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 10వ వర్ధంతి సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. బోధన్ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద గల సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జెండా గద్దె వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ, కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అన్న తన జీవితాంతం విప్లవోద్యమం కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి అని, కమ్యూనిస్టు ఉద్యమానికి ఆదర్శప్రాయుడ ని తెలిపారు. విప్లవోద్యమం లో ఎదురయ్యే ఒడిదుడుకులను తన అనుభవంతో సరిచేసేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. అతివాదం, మితవాదం సరైన మార్గాలు కావని, ప్రజా పంథా మార్గమే ఈ దేశంలో పేద ప్రజల సమస్యల పరిష్కారానికి సరైన మార్గమని ఆయన చెప్పిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్, ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకులు సీతారాం, సిహెచ్ రమేష్, టి లాలయ్య, చంద్రకాంత్, సోం బాలయ్య, ఏ గంగారాం, బండారి శంకర్, కృష్ణ, తులసమ్మ, సావిత్రి, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

## విలాసాగర్ గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 09, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య గ్రామఉపసర్పంచ్ పొత్తూరి శైలజరాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ కళ్లేపల్లి సతీష్,ఏనుగుల అనిల్ కుమార్, తమ్మడి నవీన్,ఏనుగుల కొమురయ్య,బొప్పెన అనిల్ కుమార్,వివో సంఘం అధ్యక్షురాలు పొన్నం రమ్య,దుమాల అనీల, ఆశా కార్యకర్తలు ముదిగంటి సుజాత,ఆకుల లలిత, వార్డు సభ్యులు జోగు శంకర్,పైండ్ల అనిల్,దయ్యాల రేణుక , గ్రామ ప్రజలు పాల్గొన్నారు,మహిళల సాధికారతకు కట్టుబడి,వారి సేవలను గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి కిట్ పంపిణీ..

- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా
- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి
- శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి




కోదాడ, మార్చి 09(తెలంగాణ పత్రిక):

పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ సారధ్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి కిట్ ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ. పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడి తగ్గించుకొని ప్రశాంతంగా పరీక్షలు రాసి, రాష్ట్ర స్థాయిలో అత్యున్నత ఫలితాలు సాధించాలని కోరినారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లీశ్వరి, 13వ వార్డు కౌన్సిలర్ గురవమ్మ సైది బాబు, మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం, మార్చి 09 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుకు అధిక ప్రాధాన్యత తో సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 49 దరఖాస్తు రాగా వాటిలో భూ సమస్యలు 17, ఇందిరమ్మ ఇండ్లు 03, పెన్షన్ 15, ఉద్యోగల కల్పన 02, ఇతర శాఖలకు సంబంధించినవి 12 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వాటిని వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తుల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపిఓ లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి





- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం, మార్చి 09 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ములుగు మండలం ఇంచర్ల గ్రామ శివారులోని ఎర్రి గట్టమ్మ వద్ద గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వసతి గృహాలలో విద్యార్థుల వసతి గదులను, స్టోర్ రూమ్, కిచెన్ షెడ్, విద్యార్థుల హాజరు పట్టిక పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజన సదుపాయాలు తరగతి గదుల నిర్వహణ ఉపాధ్యాయుల పనితీరు ఏ విధంగా ఉంది అనే అంశాలను స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో ఉండే విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, మెనూ ప్రకారమే భోజనం అందించాలని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల & కళాశాల అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పట్ల సామాజిక అంశాల పట్ల ఆసక్తి కనబరిచే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం జిల్లా కేంద్రం లోని మోడల్ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు ప్లాన్ ప్రకారం జరుగుతున్నాయా లేదా అనే అంశాలు మ్యాప్ ద్వారా పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగంగా పూర్తిచేయాలని సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, వసతి గృహ వార్డెన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంట వివరాలను నమోదు చెస్తే అన్నీ ప్రభుత్వ పథకాలు రైతులకు వర్తిస్థాయి





-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 09 మార్చి

రైతులకు ప్రభుత్వ పథకాలు అందాలంటే పంట వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వ్యవసాయ అధికారులకు సూచించారు. మే 10 వ తేదీ లోపు అన్ని పంటల నమోదుకు చివరి తేదన్నారు. కొల్చారం మండలం అప్పాజీ పల్లి లో పంట నమోదు యాప్ పనితీరును క్షేత్రస్థాయిలో కలెక్టర్ పంట పొలాలకు వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల నమోదుకు వ్యవసాయ శాఖ గ్రామ స్థాయిలో ప్రయివేట్ సర్వేయర్ల ద్వారా డిజిటల్ పంట సర్వే కి శ్రీకారం చుట్టింది. జియో-రిఫరెన్స్ చేయబడిన కాడాస్ట్రల్ మ్యాప్లు వున్న గ్రామాలలో ప్రయివేట్ సెర్వేయేర్లూ కేంద్ర ప్రభుత్వం యాప్ లో పంట నమోదు చేస్తారు. కాడాస్ట్రల్ మ్యాప్ అందుబాటులో లేని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ యాప్ ) లో పంట నమోదు చేస్తారు అన్నారు. ప్రతి రైతు పొలం వద్దకు (వాలంటీర్) అధికారి ప్రత్యక్షంగా వెళ్లి ఫోటోలు తీసి అక్కడ నుంచే ఆన్లైన్లో నమోదు అప్లోడ్ చేసేందుకు క్రాప్ బుకింగ్ పేరుతో మొబైల్ యాప్ తీసుకువచ్చిందన్నారు పంట నమోదు వివరాలను మొబైల్ యాప్ ద్వారా పక్కాగా నమోదు చేయాలని సూచించారు. రైతులు ఏపంట వేశారు? వాటికి ఏమైనా తెగుళ్లున్నాయా? అనేది గుర్తించి తీసిన ఫొటోను అక్కణ్నుంచే యాప్లో అప్లోడ్ చేస్తున్నట్లు వివరించారు.. జియో ట్యాగింగ్ ద్వారా ఆ సర్వే నంబరు పొలం నుంచే అప్లోడ్ చేశారా? లేదా అనేది వ్యవసాయశాఖ గుర్తిస్తుందని చెప్పారు. జిల్లాలో 2,85,774 ఎకరాలకు గాను ఇప్పటి వరకు 39827 ఎకరాలు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఏ ఈ ఓ లు రైతులు పాల్గొన్నారు.

# దుకాణాల అన్యాక్రాంతం పై విచారణ జరిపించాలి: కర్నే బాబురావు



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 9.

మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లోని ఐటిడిఏ షాపింగ్ కాంప్లెక్స్ లో గిరిజనులకు కేటాయించిన వ్యాపార దుకాణాలను అన్యాక్రాంతం మవుతున్నాయని, దుకాణాలను గిరిజనుల నుండి దక్కించుకున్న కొందరు గిరిజనేతరులు వ్యాపారాలు సాగించడంతో పాటు, చిరు వ్యాపారులనుండి రోజువారీగా అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని, అధికారులు వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని సామాజిక సేవకులు కర్నే బాబురావు సోమవారం ఐ టి డి ఏ ఏ పీ ఓ డేవిడ్ రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబురావు విలేకరులతో మాట్లాడుతూ మణుగూరు పట్టణంలో గిరిజనుల స్వయం ఉపాధి అభివృద్ధి కోసం నిర్మించిన ఐటిడిఏ కాంప్లెక్స్ ప్రస్తుతం అసలు ఉద్దేశానికి విరుద్ధంగా ఉపయోగించబడుతోందని, కాంప్లెక్స్లోని దుకాణాల్లో ఒకటి రెండు మినహా మిగతావి గిరిజనేతరుల ఆధీనంలో ఉండటం వల్ల నిజమైన గిరిజనులకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. అంతేకాకుండా షాపుల ముందు తోపుడు బండ్లపై వ్యాపారం చేస్తున్న చిన్నచిన్న వ్యాపారుల వద్ద నుండి వారు నెలకు రూ.3,000 నుంచి రూ.4,000 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. కొందరు గిరిజనులు తమకు కేటాయించిన దుకాణాలను గిరిజనేతరులకు అద్దెకిస్తూ నెలవారీగా కిరాయిలు పొందుతున్నారన్నారు. ఈ సమస్య పై మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. దీంతో అక్రమ వసూళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఐ టి డి ఏ అధికారులు సమగ్రంగా పరిశీలించి తక్షణ విచారణ జరిపించి, అక్రమ వసూళ్లు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఐటిడిఏ కాంప్లెక్స్లోని దుకాణాలను నిజమైన గిరిజనులకు మాత్రమే కేటాయించి వారి హక్కులను పరిరక్షించాలని కర్నే బాబురావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేనిచో విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని పేర్కొన్నారు.

# వంటగ్యాస్ ధరలు తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం: సిపిఎం హెచ్చరిక

తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 9

సోమవారం నాడు దమ్మపేట పట్టణంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం. పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసనగాదమ్మపేటలో బస్ స్టాండ్ సెంటర్లో ప్రధాన రోడ్డు పపైధర్నాచేయటం జరిగింది. ఈసందర్భంగా మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ యుద్ధం పేరుతో సామాన్యలు పై భారాలు వేశారు. పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన రేట్లు తగ్గించకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేస్తాం అన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో. మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మి నారాయణ. నారపోగుఅనిల్ కుమార్. కొల్మపోగు ప్రశాంత్. కొప్పు లో శ్రీనివాస్ రావు. కొలిక్కి పోగు సుమంత్. శీలం శ్రీనివాసరావు. గడ్డిపాటి సత్యం భోగి సత్యం. హరి తదితరులు పాల్గొన్నారు.



# కోటగిరి హైస్కూల్‌లో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

**- మండల పిఆర్టియు శాఖ ఆధ్వర్యంలో**

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 9.

కోటగిరి మండల కేంద్రంలోని పిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోటగిరి నందు మండల పిఆర్టియు శాఖ అధ్యక్షులు బర్ల సాయిలు ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి హాజరై ఎత్తోండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలుకు వివిధ పాఠశాలల ఉపాధ్యాయురాలకు అంగన్వాడీ టీచర్లకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్త్రీ లేనిదే సృష్టి లేదు మహిళా మణులు వివిధ రంగాలలో ముందంజలో ఉంటూ పురుషుల కన్నా గౌరవ ప్రదమైన వృత్తిలో ఉంటున్నారన్నారు. ప్రపంచం దేశం స్థితి భక్తులను గొప్ప గొప్ప స్థానాలలో మహిళలు మార్పు చేయడం జరిగిందన్నారు. ప్రపంచం ఎంత అభివృద్ధి చెందిన స్త్రీలు సురక్షితంగా గౌరవంగా ఉన్నప్పుడే ప్రపంచం దేశం అభివృద్ధి చెందినట్లుగా భావించడం జరుగుతుందని మండల పిఆర్టియు అధ్యక్షులు బర్ల సాయిలు అన్నారు. స్త్రీలను కుటుంబం నుండి పాఠశాలల నుండి దేవాలయాలల ఉన్న ప్రదేశాల నుండి గౌరవించడం మొదలు పెట్టాలని తెలిపారు.మహిళ ఉపాధ్యాయురాలు కోసం స్త్రీల హక్కుల కోసం



పిఆర్టియుశాఖ జిల్లా బాధ్యులు పొద్దుటూరి మోహన్ రెడ్డి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించుటకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా బాధ్యులు పొద్దుటూరి మోహన్ రెడ్డి కిషన్ రవీందర్ రెడ్డి మండల పిఆర్టియు అధ్యక్షులు బర్ల సాయిలు కృష్ణ మోహన్ ఉదయ్ చందర్ గంగరాజు హర్షద్ సుమన సుచరిత రాములమ్మ మోతిపేట రాజు పాషా కస్తూర్బా గాంధీ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుంది





**- ఐసిడిఎస్ డైరెక్టర్ శృతి ఓజా**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 09 మార్చి

అంగన్వాడీలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఐసిడిఎస్ డైరెక్టర్ శృతి ఓజా తెలిపారు. నర్సాపూర్ రెడ్డిపల్లి అంగన్వాడి సెంటర్ ను మెదక్ జిల్లా కేంద్రంలోని , బాలల సదనం సఖి కేంద్రాన్ని, ఐసిడిఎస్ డైరెక్టర్ శృతి ఓజా సోమవారం పరిశీలించారు. కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుని జిల్లా కలెక్టర్ గారి తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో కనీస సౌకర్యాల, విద్యుత్, మరుగుదొడ్లు, తాగునీరు – అన్ని అంగన్ వాడీ కేంద్రాలలో 100%. ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో సఖి కేంద్రాన్ని సందర్శించండి సిబ్బందితో సమీక్షించారు DV కేసుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలసదనం నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి 99 రోజుల్లో పూర్తి చేసే దిశగా కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకోవాలని ఆదేశించారు.. బాలసదనాన్ని సందర్శించిన సిబ్బందితో మాట్లాడుతూ, పిల్లల సంరక్షణ పిల్లలకు పోషకాహారం అందించి బలాన్ని పెంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహార సేవలను బలోపేతం చేయడం, అంగన్‌వాడీ మౌలిక సదుపాయాలను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని సంక్షేమ శాఖ పనితీరు ఆదర్శంగా ఉందని అంగన్వాడి సెంటర్స్, సఖి సెంటర్లలో మెరుగైన సేవలు అందుతున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ హేమ భార్గవి ఐసిడిఎస్ సిడిపిఓలు సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారికి పుష్కర్ణిలో నిర్వహించే అత్యంత పవిత్రమైన ఘట్టమే చక్రస్నానం

**- ఆలయ చైర్మన్ విరాటి రవీందర్ రెడ్డి**

పరకాల/గీసుకొండ/ మార్చి తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల గుట్ట పై స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు భక్తి పారవశ్యంతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ విరాటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పుష్కరినిలో నిర్వహించే అత్యంత పవిత్రమైన ఘట్టమే చక్రస్నానం పారువేట ఉత్సవం భక్తుల సందడి మధ్య ఘనంగా జరిగింది. ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను శోభాయాత్రగా తీసుకెళ్లి సంప్రదాయబద్ధంగా పారువేట కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ ఉత్సవం భక్తి వాతావరణాన్ని మరింత పెంచింది. ఈ సందర్భంగా స్వామివారి చక్రస్నానం కోసం నూతనంగా నిర్మించిన చక్రస్నాన పుష్కరిణిని పవిత్ర జలక్రియను ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ విరాటి స్వర్ణ రవీందర్ రెడ్డి దంపతుల సహకారంతో ప్రారంభించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ పుష్కరిణిలో స్వామివారి చక్రస్నానం నిర్వహించినట్లు తెలిపారు. అలాగే భక్తుల సహకారంతో దేవస్థానానికి గజవాహనం, హంసవాహనం కూడా నూతనంగా సమకూర్చారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ వాహనాలపై స్వామి



వారిని ఊరేగింపుగా తీసుకెళ్లామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ విరాటి రవీందర్ రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారని అన్నారు.

# ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)09/03/26

ఎస్బిఐ ఫౌండేషన్ భావిష్య భారత్ ఆధ్వర్యంలో ఉత్తనూర్ గ్రామం,ఈజా మండలం,గద్వాల్ జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు: 1.శ్రీమతి ఎన్. జ్యోతి మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో, 2.శ్రీమతి దగ్గుపాటి రాణెమ్మ సర్పంచ్, 3. డా. వరలక్ష్మి వెటర్నరీ డాక్టర్, 4. డా. ఇంధు మైత్రి మెడికల్ ఆఫీసర్, 5.శ్రీమతి విజయ లక్ష్మి హెడ్‌మాస్టర్, కార్యక్రమానికి వార్డ్ సభ్యులు మరియు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హాజరైన గౌరవ అతిథులను, వార్డ్ మెంబర్ లను అంగన్వాడీ టీచర్లను ఆశ వర్కర్లను, పాఠశాల ఉపాధ్యాయులని శాలువా మరియు స్మారక చిహ్నం మెమెంటోతో సత్కరించారు.

మహిళా దినోత్సవం ప్రాముఖ్యత

ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీమతి ఎన్. జ్యోతి ఎమ్మార్వో మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. మహిళలు సమాజ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే గ్రామీణ మహిళలు విద్య, ఆరోగ్యం మరియు ఆర్థిక స్వావలంబనలో ముందుకు రావాలని ప్రోత్సహించారు. అదేవిధంగా భావిష్య భారత్ సంస్థ మహిళల అభివృద్ధి కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆమె ప్రశంసించారు




కార్యక్రమంలో మహిళల కోసం వివిధ వినోదాత్మక ఆటలు నిర్వహించబడినవి మరియు గెలుపొందిన వారికి బహుమతులు అందజేయ బడ్డాయి.

# జిల్లా న్యాయమూర్తిని కలసిన కలెక్టర్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 09 మార్చి

సోమవారం జిల్లా న్యాయమూర్తి నీలిమ గారిని వారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మర్యాదపూర్వకంగా మొక్క అందించి కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, న్యాయ పరిపాలనకు సంబంధించిన పలు అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు. జిల్లాలో ప్రజలకు వేగవంతమైన న్యాయ సేవలు అందించేందుకు పరిపాలన ,న్యాయ వ్యవస్థ పరస్పర సహకారంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. అలాగే జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవల మెరుగుదలకు తీసుకుంటున్న చర్యల గురించి జిల్లా కలెక్టర్ వివరించారు.

# త్రాగిన మైకంలో యాక్సిడెంట్ చేసి ఇద్దరి మృతికి కారణమైన అంబులెన్స్ డ్రైవర్‌కు 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

కొత్తగూడెం, మార్చి 9 (తెలంగాణ పత్రిక):

త్రాగిన మైకంలో అంబులెన్స్ నడిపి ప్రమాదం కలిగించి ఇద్దరి మృతికి కారణమైన డ్రైవర్‌కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సోమవారం 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. కేసు వివరాల ప్రకారం భద్రాచలానికి చెందిన తోట వెంకటరమణ (57) 2020 జనవరి 1న కుటుంబ సభ్యులతో పామీలేరు విహారయాత్రకు వెళ్లి సాయంత్రం తిరిగి వస్తుండగా బూర్గంపాడు దాటి పూల్లేరు వాగు వద్దకు చేరుకున్నారు. ఈ సమయంలో ఆయన చిన్న కూతురు తోట చంద్రకళ (28) హోండా యాక్టివా (AP 20 AN 3337)పై తన కూతురు వడ్డే శ్రీ లాస్య (5)తో కలిసి ప్రయాణిస్తూ రోడ్డుపక్కన వాహనం ఆపి చిన్నారికి మఫ్లర్ కడుతున్నది. అదే సమయంలో ప్రభాస్ శంకర్ హాస్పిటల్‌కు చెందిన అంబులెన్స్ (TS 28 T 5195) డ్రైవర్ భద్రాచలానికి చెందిన ఆకుల దుర్గాప్రసాద్ (32) మద్యం సేవించి ప్రమాదకరంగా వాహనం నడుపుతూ వచ్చి రోడ్డుపక్కన నిలిపిన స్కూటీని ఢీకొట్టి పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తోట చంద్రకళ మరియు ఆమె కుమార్తె వడ్డే శ్రీ లాస్య తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై తోట వెంకటరమణ ఫిర్యాదు మేరకు అప్పటి బూర్గంపాడు పోలీస్ స్టేషన్ ఎస్సై బి. బాలకృష్ణ కేసు నమోదు చేశారు. అనంతరం పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్లు పి. నవీన్, జి. సత్యనారాయణ దర్యాప్తు నిర్వహించి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో కోర్టు 14 మంది సాక్షులను విచారించగా అంబులెన్స్ డ్రైవర్ ఆకుల దుర్గాప్రసాద్‌పై నేరం రుజువైంది. దీంతో ఆయనకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి వాదనలు వినిపించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు, బూర్గంపాడు పోలీస్ కానిస్టేబుల్ మహమ్మద్ అక్రమ్ తదితరులు సహకరించారు. మీకు కావాలంటే ఇదే వార్తకు మరింత బలమైన పత్రికా హెడ్‌లైన్‌లు (34) కూడా తయారు చేసి ఇవ్వగలను.

# కెనాల్ పనులు పూర్తి చేయించి సాగునీరు ఇవ్వండి.

**- మెదక్ కలెక్టర్ ప్రతిమాసింగ్ కు రైతులు వినతిపత్రం.**



మెదక్ జిల్లా.చిన్న శంకరం పేట. మార్చ్ 9 (తెలంగాణ పత్రిక)

కెనాల్ పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని చిన్న శంకరం పేట మండలం కామారం గ్రామానికి చెందిన రైతులు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ కు వినతిపత్రం సోమవారం అందించారు. చిన్నశంకరంపేట మండలంలోని కామారం గ్రామ రెవెన్యూ పరిధిలో 40 ఎకరాలకు సాగునీరు అందించాలని 2019 అప్పటి ప్రభుత్వం గజిట్ నోటిఫికేషన్ ఇచ్చి కెనాల్ కాలువను తవ్వించి 90 శాతం పనులు సాగగా అర్ధాంతంగా పనులు నిలిపివేశారు. దీంతో రైతులు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కు లిఖిత పూర్వకంగా విన్నతి పత్రం సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అందించారు. ఈ పనులు పూర్తి చేసి ఇక్కడి రైతాంగానికి సాగునీరు అందించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూలపల్లి యాదగిరి, సొసైటీ చైర్మన్ అంజిరెడ్డి, పాపన్న గారి రాజిరెడ్డి, తోపాటు రైతులు పాల్గొన్నారు.

## మహానీయులు సాక్షి గా పేరుకపోయిన చెత్త చెదారం, ముండ్ల పొదలు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)09/03/26

పేరుగొప్ప .. ఊరుదిబ్బ అన్న చందంగా తయారైంది జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్ర ఆస్పత్రి తీరు. విద్వద్ గద్వాలగా పేరుగాంచిన గద్వాల చరిత్రను మరోతరానికి తెలుపడానికి గద్వాల సంస్థానాదీశయులు, పోరాట యోధులు, కవులు, కళాకారులు, మహానీయులను గుర్తు తెచ్చేందుకు ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఉన్న ప్రహారిగోడపై వారి చిత్రాలను చిత్రీకరించారు. కాని ప్రహారి గోడ ముండ్ల పొదలు , చెత్త పేరుకపోవడంతో మీదున్న మహానీయులు చిత్రాలు నామరూపంలేకుండా పోయాయి. చెత్తను కాని ముండ్ల పొదలను తొలగించేందుకు ఆసుపత్రి అధికారులు, మున్సిపల్ అధికారులు ఏమాత్రం ముందుకు రావడంలేదని ఆసుపత్రి రోగులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో పరిసరాల పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గద్వాల ఆసుపత్రిని అభివృద్ధి చేస్తారని ప్రజలు ఆశాభావంవ్యక్తం చేస్తున్నారు.

## కల్దుర్కి జెడ్ పి హెచ్ ఎస్, పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

- రాంపూర్ సర్పంచ్ డోలె సాయికుమార్, విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ




తెలంగాణ పత్రిక : మార్చ్ 9 బోధన్ మండలం:

బోధన్ మండలం, కల్దుర్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వార్షికోత్సవం మరియు వీడ్కోలు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంపూర్ గ్రామ సర్పంచ్ డోలే సాయికుమార్,ఉప సర్పంచ్, కంటే సాయికుమార్, పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షల కిట్లను (పరీక్ష ప్యాడ్లు, పెన్నులు) పంపిణీ చేశారు. సర్పంచ్ డోలే సాయికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి రాబోయే పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలి. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని తెలియజేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం గ్రామ పంచాయతీ పక్షాన ఎల్లప్పుడూ సహకారం ఉంటుంది, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డోలే సాయికుమార్, ఉపసర్పంచ్, కంటే సాయి కుమార్, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ పెద్దలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## అయిజ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా మధు మాస్టర్ ప్రకటించిన

- ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ శ్రీ చల్లా వెంకట్రామిరెడ్డి
- అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)09/03/26

నేడు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ పట్టణ కేంద్రంలో, అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ స్వగృహంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.ఎమ్మెల్సీ శ్రీ చల్లా వెంకట్రామి రెడ్డి ఆదేశాలు, శాసనసభ్యులు శ్రీ విజయుడు సూచనల మేరకు అధ్యక్షత వహించిన చైర్మన్ సీఎం సురేష్ బీఆర్ఎస్ పార్టీ ఐజ పట్టణ అధ్యక్షుడిగా మధు మాస్టర్ గారిని ప్రకటించారు.సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు కార్యకర్తలకు ధైర్యం చెప్పుతూ, మధు మాస్టర్ సమర్థవంతంగా పార్టీ బాధ్యతలు నిర్వహించి, కార్యకర్తలకు అందుబాటులో ఉండి, అయిజ పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్‌ను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే సమాజ ప్రగతికి పునాది







- జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- అదనపు ఎస్పీ ఎస్ మహేందర్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 09 మార్చి

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందితో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, మహిళా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంలోనే కాకుండా దేశ అభివృద్ధిలో కూడా మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. నేటి కాలంలో మహిళలు విద్య, వైద్యం, పరిపాలన, రక్షణ, క్రీడలు, సాంకేతిక రంగాలు సహా అన్ని విభాగాల్లో తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది ధైర్యం, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు విశేషంగా సేవలు అందిస్తున్నారని అదనపు ఎస్పీ అభినందించారు. శాంతి భద్రతలను కాపాడడంలో మహిళా పోలీసుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని పరిష్కరించడంలో మహిళా పోలీస్ సిబ్బంది ముందుంటున్నారని అన్నారు. విధుల్లో ఉన్న సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ మహిళా పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని ఆయన తెలిపారు. కుటుంబ బాధ్యతలను నిర్వహించుకుంటూనే విధుల్లో రాణించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఏ రంగంలోనైనా విజయాలను సాధించగలరని చెప్పారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి మహిళా పోలీస్ సిబ్బందిని షాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, ఆర్ఐ శైలందర్, సీఐ లు సందీప్ రెడ్డి, కృష్ణమూర్తి, డీపీవో సిబ్బంది, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 09,(తెలంగాణ పత్రిక)




ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇరవేని రాయమల్లు తన భూమికి సంబంధించి పాత పట్టాదారు పాసుపుస్తకం ఉందని, నూతన పట్టా పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన దుర్గం మల్లేష్ తనకు సమీకృత కూరగాయల మార్కెట్ లో కేటాయించిన దుకాణాన్ని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నేపల్లి మండల కేంద్రానికి చెందిన బోయ పోచం తనకు పూర్వీకుల నుండి వస్తున్న భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేసి పట్టాదారు పాసు పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆల్ ఇండియా ఎస్.సి./ఎస్.టి. ఐక్యవేదిక ప్రతినిధి పెరుగు తిరుపతి తన దరఖాస్తులో లక్షెట్టిపేట మండలం ఉత్కూరు చౌరస్తాలో గురువారం జరుగుతున్న వారసంతను వ్యవసాయ మార్కెట్ యార్డు ఏరియాకు మార్చాలని కోరారు. రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధి గుంట నాగరాజు తన దరఖాస్తులో డిఫాల్ట్ మిల్లర్లకు విధించిన 25 శాతం జరిమానా, 12 శాతం వడ్డీ మాఫీ చేసి ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను ఇప్పించాలని కోరారు. వేమనపల్లి మండలం జిల్లెడ గ్రామానికి చెందిన పొలంపల్లి మల్లయ్య, పొలంపల్లి మధునయ్యలు తమకు వారసత్వంగా సంక్రమించిన ఆస్తిని పెద్దమనషుల సమక్షంలో పాలి పంపకం చేసుకున్నామని,తమ వాటాకు వచ్చిన భూమిని కొందరు ఒప్పందాన్ని ఉల్లంఘించి రిజిస్ట్రేషన్ చేసుకున్న ఘటనపై తగు విచారణ జరిపి, అట్టి రిజిస్ట్రేషన్ ను రద్దు పరచి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం రంగపేట గ్రామానికి చెందిన దుర్గం సుమన్ తనతోపాటు మరి కొంతమంది రైతులకు షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ నుండి బోర్ పాయింట్ గుర్తించి బోర్ చేయడం జరిగిందని, ఇట్టి బోరులకు విద్యుత్తు లైన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని గ్రామపంచాయతీలలోని సర్పంచ్, ఉపసర్పంచ్, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీలలోని మేయర్/చైర్ పర్సన్, డిప్యూటీ మేయర్/ వైస్ చైర్ పర్సన్‌లకు ఈ నెల 12వ తేదీన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖ పరిధిలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల పురోగతి, ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులకు సంబంధించి గ్రామాలు, డివిజన్లు/ వార్డుల వారీగా పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. సి ఎం. కప్ - 2025 లో భాగంగా గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలను పూర్తి చేసుకుని రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీలలో జిల్లా నుంచి పాల్గొని బ్యాడ్మింటన్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను పతకాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పై ప్రత్యేక శ్రద్ధ అవసరం





- పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను అర్హత మేరకు త్వరితగతిన పరిష్కరించాలి
- జిల్లా అధికారుల క్షేత్రస్థాయి పర్యటనలలో పాల్గొనాలి
- చిత్తశుద్ధితో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అత్యంత చేరవు చేయాలి.
- ప్రజావాణిలో 80 దరఖాస్తులు స్వీకరణ
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 09 మార్చి

ప్రజావాణి అర్జీల పై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి హాలులో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 80 వినతుల స్వీకరించారు. గతవారం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యల పై శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు స్వీకరించిన ఆర్జీలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను వెంటనే పరిశీలించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం అధికారులతో ప్రజావాణి అర్జీల పై, అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించాలని, అభివృద్ధి పథకాలపై స్పష్టమైన నివేదికలు అందజేయాలని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యాన్ని సహించమని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. శాఖల వారీగా పనితీరు మరింత మెరుగుపడే దిశగా పటిష్ట కార్యచరణ ద్వారా ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# గంగాదేవిపల్లి అభివృద్ధి ప్రధాత కూసం రాజమౌళి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ప్రజా సేవకుడు అల్లం బాలకిషోర్ రెడ్డి

పరకాల గీసుకొండ మార్చి 9 తెలంగాణ పత్రిక

దేశవ్యాప్తంగా ఆదర్శ గ్రామంగా నిలిచిన గంగాదేవిపల్లి గ్రామానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన గ్రామ అభివృద్ధి ప్రధాత కూసం రాజమౌళి ఆకస్మిక మరణం పట్ల ప్రాంత ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలుస్తాయి.ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త,జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ,గీసుకొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజకుమార్ గంగాదేవిపల్లికి చేరుకుని, కూసం రాజమౌళి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారితో పాటు కొనైమాకుల మాజీ సర్పంచ్ డోలే చిన్ని,మనుగొండ గ్రామ సర్పంచ్ పేర్ల శ్రవణ్ కూడా పాల్గొని తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గంగాదేవి పల్లి మాజీ సర్పంచ్ గోనె మల్లారెడ్డి, ఎరుకల రమేష్, గోనె జైపాల్, మేడిద కృష్ణ, గోనె సతీష్, మునుగొండ గ్రామ మాజీ సర్పంచ్ కనకయ్య, మాజీ ఉపసర్పంచ్ శంకర్, మాదాసి రాంబాబు, తుప్పరి వికాస్, గాడిదల బొంద్యాలు, తోట కమలాకర్, తుప్పరి ఉదయ్, యాగోని రజనీకాంత్, ఓదెల సురేష్, భూసాని సాంబయ్య, ల్యాదేళ్ల చిరంజీవి, తుప్పరి రాము, గుండా కొమ్మాలు, కంబాల రాజు, సుడిగే సుధాకర్, బోయ సుమన్,దునికి కొమరయ్య, తదితర నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని కూసం రాజమౌళి కి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు అల్లం బాల కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన కూసం రాజమౌళి గంగాదేవిపల్లిని దేశానికి ఆదర్శంగా నిలిపిన మహనీయుడు అని కొనియాడారు. ఆయన మరణం గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ, వారి



కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అల్లం బాలకిషోర్ రెడ్డి యువ సైన్యం

## రజకుల పై దాడి చేసిన వారిని అరెస్టు చేసి చట్టప్రకారం శిక్షించాలి. సిఐటియూ డిమాండ్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)09/026

నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలో రజకుల పై దాడి చేసి రెండు నెలల చిన్నారి మృతికి కారణమైన అగ్రకుల పెత్తందారులను వెంటనే అరెస్టు చేసి చట్టప్రకారం శిక్షించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ, వివి నరసింహ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026 ఫిబ్రవరి 18న కుమ్మెర జాతరకు వెళ్లిన రజక మహిళపై భౌతికంగా దాడి చేసి, ఆమె రెండు నెలల చిన్నారిని కర్కషంగా చంపిన అగ్రకుల పెత్తందారులను శిక్షించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. సంఘటన జరిగి 19 రోజులు గడుస్తున్నప్పటికీ ప్రధాన నిందితులను పట్టుకుని చట్టప్రకారం శిక్షించడంలో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వాన్ని నిరాకరిస్తున్న అగ్ర కుల పెత్తందారులను శిక్షించడంలో చేస్తున్న నిర్లక్ష్యం సహించరానిదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సామాజిక ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం అగ్రకుల పెత్తందాలను రక్షించే ప్రయత్నంలో ఉండటం బాధాకరమన్నారు. అధికారం అగ్రకుల ఆధిపత్యానికి లోబడి చట్టాలను కొంతమందికి చుట్టాలుగా మారుస్తూ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న అధికార యంత్రాంగాన్ని శిక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు.రజకులకు ఎస్సీ,



ఎస్టి తరహాలో ప్రత్యేక రక్షణ చట్టం తీసుకరావాలని డిమాండ్ చేశారు.తక్షణమే ఘటనకు కారణమైన ఐదుగురు పెత్తందారులను వెంటనే అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గాన్ని కలుపుకొని ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాష పోగు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జీకే ఈదన్న,నాయకులు అంజి సవారన్న,బాలరాజు, నరసింహ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ధన్యవాదాలతో ఉప్పేర్ నరసింహ సీఐటీయు జిల్లా అధ్యక్షులు.

## శ్రీసిద్ధరామేశ్వర స్వామి అంగరంగ వైభవంగా కళ్యాణమహోత్సవం



భిక్కనూరు మార్చి 09 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండల కేంద్రంలో గల పుణ్యక్షేత్రం శ్రీసిద్ధరామేశ్వర స్వామి స్వయంభూలింగ మహాక్షేత్రంలో సోమవారం ఉదయము 9:30నిలకు శ్రీసిద్ధగిరి,శ్రీరామగిరి సమాధి వద్దకు శ్రీ సిద్ధగిరి సదాశివ మహంత్ దేవాలయం నుండి బాజా భజంత్రీలతో బయలుదేరి సమాధివద్దప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి అనంతరం తిరిగి దేవాలయమునకు చేరుకునేను,మధ్యాహ్నం 12:30 నిమిషాలకు శ్రీపార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఆలయప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరిశర్మ,కొడకండ్ల సిద్ధగిరిశర్మ, న్యాలకంటి రాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బ్రహ్మోత్సవాల లో భాగంగా లోక కళ్యాణఅర్థం శ్రీపార్వతి భువనేశ్వరి సమేత శ్రీసిద్ధరామేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండుగ కొనసాగింది,“ దక్షిణ కాశీగా“ పేరుగాంచిన ఈ పుణ్యక్షేత్రం నేడు శివనామ స్మరణతో మారు మోగింది,ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కలు చెల్లించుకుని దేవాలయం ఆధ్వర్యంలో అన్నదానము కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు, ఈ క్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి ఆనందం వ్యక్తుపరిచారు,భక్తుల సౌకర్యం కోసం వైశ్య సంఘం అధ్యక్షులు పురం రాజమౌళి గుప్త చల్లటి త్రాగునీరు ఏర్పాట్లు చేశారు, బ్రహ్మోత్సవాల సందర్భంగా మరియు ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చల్లటి త్రాగునీటిని ఉంచారు,ఈసేవా కార్యక్రమం ద్వారా ఆలయానికి వచ్చిన భక్తులకు ఉపశమనం కలిగింది అని స్థానికులు తెలిపారు, ఈ సందర్భంగా వైశ్య సంఘం అధ్యక్షులు పురం రాజమౌళి గుప్త మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు సేవచేయడం తమకు ఎంతో భాగ్యమని పేర్కొన్నారు, దేవాలయ ఆలయ కార్యనిర్వణ అధికారి పి శ్రీధర్,ఆలయ పూన;నిర్మాణ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి,అలయ ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్,మాజీ ప్రతినిధులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.రాత్రివేళ





విమాన రథోత్సవం అర్ధరాత్రి 3;00 గంటలకు అత్యంత ప్రతిష్టాత్మకమైన విమాన రథోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అధికారులు పాలక మండలి కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భిక్కనూరు వాస్తవ్యులు హైకోర్టు అడ్వకేట్ పెద్దబచ్చగారి రామ్ రెడ్డి సౌజన్యంతో ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిఆర్ఓ భుజంగ రావుకు ఆత్మీయ వీడ్కోలు



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 09 మార్చి

మెదక్ జిల్లా డిఆర్ఓ గా పని చేసి ఆదిలాబాద్ అదనపు కలెక్టర్‌గా బదిలీ పై వెళ్తున్న భుజంగ రావుకు డిపిఆర్ ఓ రామచంద్ర రాజు ఆత్మీయ వీడుకోలు పలికారు. ఈ సందర్భంగా ఉద్యోగ నిర్వహణలో నిబద్ధత,అకుంఠత దీక్షతో జిల్లా ప్రజల మన్ననలు పొంది మంచి గుర్తింపు తెచ్చుకున్నారని వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ వో యునాస్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిని సత్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట మార్చి 9 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా ఆరే సంక్షేమ సంఘం నూతన జిల్లా అధ్యక్షునిగా ఓలిగే నర్సింగారావు ఎన్నికైన సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డిని కలువడం జరిగిందిఈ సందర్భంగా వారు కమిటీ నీ అభినందించారు ఆరే సంక్షేమ సంఘానికి హైదరాబాదులోని ఉప్పల్ బాగా హితులో ఎకరం స్థలం కేటాయించనైనది అందులో భవన నిర్మాణం కోసం నిధుల విషయంలో ఎమ్మెల్యే ని కోరగా జిల్లాలోని ఎమ్మెల్యేలను సంప్రదించి ముఖ్యమంత్రి తో మాట్లాడి ఆరే సంఘ భవనానికి రెండు కోట్ల నిధులను ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది వారికి మా రాష్ట్ర కమిటీ తరపున జిల్లా కమిటీ మరియు మండల కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంగ్లీష్ శివాజీ వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుండెకారి రవికుమార్ జిల్లా అధ్యక్షులు ఓలిగ నర్సింగరావు ఉపాధ్యక్షులు లాండి రమేష్ జిల్లా నాయకులు అంజిబాబు తదితరులు పాల్గొని ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేయడమైనది

## పల్లె ప్రకృతి వనాల్లో నాటిన మొక్కలను కాపాడాలి

– కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి ,మార్చి 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కామారెడ్డి జిల్లా బిక్నూరు మండలం అంతంపల్లి గ్రామంలో పల్లెప్రకృతి వనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. బిక్నూర్ మండలం, అంతంపల్లి గ్రామం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం బిక్నూర్ మండలం అంతంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పల్లె ప్రకృతి వనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కల పెరుగుదల,నిర్వహణ పనులను ఆయన సమీక్షించారు. పల్లె ప్రకృతి వనాల్లో నాటిన మొక్కలు బాగా పెరిగేలా ప్రతిరోజూ నీరు పోయడం, పిచ్చిమొక్కలను తొలగించడం, చుట్టూ శుభ్రత పాటించడం, క్రమం తప్పకుండా నిర్వహణ (మెయింటెనెన్స్) పనులు చేయడం ఎంతో ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అవి చెట్లుగా ఎదిగే వరకు నిరంతరంగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ ప్రజలు , ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై మొక్కలను కాపాడాలని ఆయన కోరారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని కలెక్టర్ ఆరా తీశారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ శ్రీనివాస్, వార్డు మెంబర్లు, సర్పంచ్, ఉప సర్పంచ్ , స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు , ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు అమ్మలా నిలిచిన అనసూయ సేవలు చిరస్మరణీయం

**– ఆశ్రమ నిర్మాణానికి స్థలం, రూ.10 లక్షలు ప్రకటించిన ఎమ్మెల్యే జారె.**



**అశ్వారావుపేట ఆర్ సి, మార్చ్ 9, తెలంగాణ పత్రిక.**

అనాధలై తల్లిదండ్రులను చూసుకునే వారు లేక బాధపడుతున్న వృద్ధులకు ఆశ్రయం కల్పించి అక్కున చేర్చుకున్న ఆశ్రమ నిర్వాహకురాలు కూరపాటి అనసూయ సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన అనసూయ అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రమం వ్యవస్థాపకురాలు కూరపాటి అనసూయ దశదినకర్మల సందర్భంగా నిర్వహించిన సంతాప సభలో ఎమ్మెల్యే పాల్గొని ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరికి సాధ్యం కాదని, ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా ధైర్యంగా నిలబడి ఆశ్రమాన్ని నడిపిస్తూ అనేకమంది వృద్ధులకు ఆశ్రయం కల్పించి సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. అనసూయ అమ్మ సేవలను కొనసాగించే దిశగా మండలంలోని అల్లిగూడెం ప్రాంతంలో వృద్ధాశ్రమ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించి, తన గ్రాంట్ నుంచి రూ.10 లక్షలు అందజేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. ఆశ్రమ నిర్మాణానికి పార్టీలకతీతంగా అందరూ ముందుకు వచ్చి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనసూయ అమ్మ సేవలు వర్ణనాతీతమని అన్నారు. ఆశ్రమానికి సంబంధించిన సమస్యలను ఆమె తరచుగా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చేవారని, అందులో భాగంగా తాను కూడా సంవత్సరానికి నాలుగు సార్లు వివిధ రూపాల్లో ఆర్థిక సహాయం అందిస్తూ వచ్చానన్నారు. ఆశ్రమాన్ని వారి కుటుంబ సభ్యులు కొనసాగించాలని, అందుకు తన వంతు సహకారం ఎప్పటికీ అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ జూపల్లి రమేష్, తాడేపల్లి రవి, ఉపాధ్యాయులు సూర్యప్రకాశరావు, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కురిశెట్టి నాగబాబు నాయుడు, మాజీ జెడ్పిటిసి అంకత మల్లికార్జునరావు, ఆకుల శ్రీను, సంపూర్ణ, మాధురి మధు, దామెర బాబి, కొట్టే శ్రీనివాసరావు, సూరిబాబు, వాసవి క్లబ్ బాధ్యులు సీమకుర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సన్నద్ధత పై అవగాహన తొలి అడుగు ఫౌండేషన్

**– ఆధ్వర్యంలో 287 మందికి పరీక్షా ప్యాడ్లు పంపిణీ**




**అశ్వరావుపేట ఆర్ సి, మార్చ్ 9, తెలంగాణ పత్రిక.**

అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండలంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సన్నద్ధతపై అవగాహన కార్యక్రమాన్ని తొలి అడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఎర్రగుంట, రాజాపురం, అన్నపురెడ్డిపల్లి, తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల (బాలురు), తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల, కేజీబీవీ అన్నపురెడ్డిపల్లి విద్యాసంస్థలలో చదువుతున్న మొత్తం 287 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు.పరీక్షల సమయంలో భయం లేకుండా మానసికంగా, శారీరకంగా ఎలా సిద్ధం కావాలో వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ సైకాలజిస్ట్ సుప్రియ మాట్లాడుతూ ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. పరీక్షల వరకు కనీసం ఒక నెల రోజుల పాటు మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉండాలని సూచించారు. మోటివేషనల్ స్పీకర్ సునీత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా కృషి చేయాలని ప్రోత్సహించారు. పదో తరగతి అనంతరం ఎలాంటి కోర్సులు ఎంచుకోవచ్చో కూడా వివరించారు. అనంతరం 287 మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు,స్కేల్స్, పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ సుప్రియ కొత్తపల్లి, స్పీకర్ సునీత సి.హెచ్., తొలి అడుగు ఫౌండేషన్ సభ్యులు సౌజన్య, స్వాతి, గోపాల్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి

**– కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి ,మార్చి 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**




సోమవారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రధాన మంత్రి–సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీజీ ఆర్ ఈ డి సి ఓ ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమ లో భాగంగా పీఎం – సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతీ విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కర్బన ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపల్ పరిధిలో అవగాహన కల్పించాలని సూచించారు. మూడు కిలోవాట్ల సోలార్ పలకలు ఏర్పాటు చేసుకొంటే కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ అందిస్తుందని, దాంతో పాటు ప్రతీ నెలా రూ.2 వేల విద్యుత్ బిల్లు అదా చేయవచ్చని తెలిపారు. పెట్టుబడి 5 సంవత్సరాల్లో తిరిగి వస్తుందని అన్నారు. సోలార్ విద్యుత్ పర్యావరణ హితమని తెలిపారు. మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొంద వచ్చని, ఈ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్–రెవెన్యూ .వి. విక్టర్, ఎస్ సి ఎల్ బి మధుమోహన్ , జిల్లా ప్రజా సంబంధాల అధికారి తిరుమల, జిల్లా మేనేజర్ రమణ, జగదీప్ రామ్ పాల్గొన్నారు.

# రైతుల వరి పంట ఎండిపోయే ప్రమాదం





**– వెంటనే సాగునీరు అందించాలని మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తో పాటు అధికారులకు వినతి**
**– లేకుంటే ఎకరాకు 30 వేలు నష్టపరిహారం అందించాలి**
**– రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్**

**దేవరుప్పుల, మార్చి 9 (తెలంగాణ పత్రిక):**

సాగునీరు అందక రైతులు విత్తిన వరి పంట ఎండిపోయే ప్రమాదం ఉందని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని లకావత్ తండా మాల్యా తండాలో రైతుల ఎండిపోయిన వరి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ధరావత్ తండాలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల బోర్లు ఆగిపోస్తున్నాయని, కొన్ని బోర్లు వట్టిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బి రైతులు వేసుకున్న వరి పంట పది రోజుల్లో ఎండిపోయే ప్రమాదం ఉందని, వెంటనే ప్రభుత్వం స్పందించి రిజర్వాయర్ల ద్వారా పాలకుర్తి నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో గోదావరి జలాలతో చెరువులు, కుంటలు, వాగులు, వంకలు, చెక్ డ్యాం లు నింపాలని ఆయన కోరారు. ఈ విషయమై రైతుల పంటలు పరిశీలించిన అనంతరం ఆయన రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులతో ఎర్రబెల్లి ఫోన్లో సంభాషించారు. రైతుల గోడును ఆయన వారికి వివరించారు. రాజకీయాలకతీతంగా రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. సాగునీటి విషయంలో ముందస్తు సమాచారం ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల రైతులు ఆశలు పెట్టుకొని వరి నాట్లు వేసుకున్నారని ఆయన తెలిపారు. రైతు సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే నీటిని విడుదల చేసి పాలకుర్తి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. వరి పంట చివరి దశలో ఉన్నందున వెంటనే సాగునీరు అందిస్తే రైతుల పంట చేతికి వస్తుందని ఆయన వివరించారు. వెంటనే రెండు రోజుల్లో సాగునీరు అందిస్తే సస్యశ్యామలం అవుతుందని ఆయన అన్నారు. లేనిపక్షంలో రైతులకు ఎకరా వరి పంటకు రూపాయలు 30వేలు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేశామని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు బసవ మల్లేశం, నాయకులు వంగ అర్జున్, కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, కోటాటి నరసింహులు, ఇంటి మల్లారెడ్డి, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో అర్జీదారులనుండి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ,మార్చ్ 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డిజిల్లా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి 97 దరఖాస్తులు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, భూ సంబంధిత, సంక్షేమ పథకాలు , ఇతర సమస్యల పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్ మధుమొహన్ లకు దరఖాస్తులు సమర్పించారు. ప్రతి దరఖాస్తును కలెక్టర్ ఓపికగా స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు అందిస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు సకాలం లో పాల్గొనాలని, ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, అన్ని కార్యక్రమాలలో అందరూ పాల్గొనాలని పరిశుభ్రత లో జిల్లాను ముందుంచాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అమలు జరుగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న నేపథ్యం లో ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పంచాయతీ అధికారులు ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పేరుకుపోయిన ఘన వ్యర్థాలను తొలగించడం, ఈ–వేస్ట్ సేకరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం, వాటిని శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే పల్లె ప్రకృతి వనాలలో ఉన్న సదుపాయాల నిర్వహణ, పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అన్ని సంబంధిత అధికారులు తమ పరిధిలోని గ్రామ పంచాయతీలను సందర్శించి, నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలిస్తూ వాటిలో పాల్గొనాలని సూచించారు. నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను ఎప్పటికప్పుడు పంపించాలని, అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పంచాయతీ అధికారులు రోజువారీ నివేదికను నిర్దేశించిన ఫార్మాట్‌లో సంతకాలతో సమర్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు నిర్దేశించిన ఫార్మాట్‌లో సమాచారాన్ని సేకరించి, సకాలంలో జిల్లా పంచాయతీ అధికారుల కార్యాలయానికి సాఫ్ట్ కాపీతో పాటు సంతకాలతో కూడిన హార్డ్ కాపీని సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాల్లో సమర్థవంతంగా అమలు చేసి, పరిశుభ్రత పరంగా జిల్లాను ముందుండేలా అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి చెత్త తొలగింపు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల భాగంగా స్వచ్ఛతనం పచ్చదనం

**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మార్చు 9. తెలంగాణ పత్రిక)**



చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ లో ప్రజాపాలన . ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛద నం. పచ్చదనం కార్యక్రమంలో పల్లె ప్రగతి వనంలో మొక్కల పెరుగుదలకు నీళ్లు పోసి సిగ్రిగేషన్ షెడ్యూల్ నుంచి ఎరువులను వేయడం జరిగిందని ఖాజాపూర్ సర్పంచ్ మన్నే బాలస్వామి తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిప్రభాకర్ కారోబార్ జగన్ పాల్గొన్నారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యత పెంపొందించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 09,(తెలంగాణ పత్రిక)



నేటి పోటీ ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యత పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని ఐ టి ఐ ప్రాంగణంలోని ఎ టి సి కేంద్రంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఐ టి ఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ లతో కలిసి ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా పూర్తి విద్యలో శిక్షణ అందించి ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా జిల్లాలోని మంచిర్యాల, నస్పూర్, మందమర్రి, జన్నారం ప్రాంతాలలో ఎ టి సి కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. వృత్తి విద్యలో నైపుణ్యత గల వారికి రాష్ట్రంలో, దేశంలోనే కాకుండా విదేశాలలో సైతం ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం జాబ్ మేళాలు నిర్వహించి అర్హత గల వారికి ఉద్యోగాలు అందించడం జరుగుతుందని, వృత్తి విద్య కోర్సులు నేర్చుకునే వారు సర్టిఫికెట్ కోసం కాకుండా నైపుణ్యత కోసం 100 శాతం హాజరు అవ్వాలని తెలిపారు. ప్రజా ప్రయోజనం కోసం ఉత్పత్తి ఉత్పాదకత సరిపడా అందించేందుకు జాబ్ మార్కెట్ లో ఎక్కువ డిమాండ్ ఉన్న కోర్సులను అందించడం జరుగుతుందని, నిరుద్యోగ యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఎ టి సి కేంద్రాలలో టాటా సంస్థ వారు ఆర్థిక సహాయాన్ని అందించి విద్యార్థులకు అవసరమైన యంత్రాలు, పరికరాలను సమకూర్చడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు విద్యతో పాటు వృత్తి నైపుణ్యత కలిగి ఉండాలని, షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా తక్కువ సమయంలో నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వృత్తి విద్య శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉపాధి అవకాశాలతో పాటు ఆసక్తి, అర్హత ఉన్నవారికి బ్యాంకు రుణాలు అందించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం 600 మంది అభ్యర్థులు వృత్తి విద్య నేర్చుకుంటున్నారని, వీరిలో 80 మంది విద్యార్థినుల కొరకు మూత్రశాలలు, ఇతర సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నూతన భవనం నిర్మించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లా కలెక్టర్ చొరవతో హాజీపూర్ మండలం రాపల్లి ప్రాంతంలో 6 కోట్ల రూపాయల వ్యయంతో అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్ అభ్యర్థుల కొరకు కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, ఇందులో 100 మంది అభ్యర్థులకు వసతి కల్పించి 3 నెలల కోర్సు అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల ప్రాంతంలో ఐ.టి. పార్క్ మంజూరు అయిందని, పనులు వేగవంతం చేసి స్థానిక నిరుద్యోగ యువతకే కాకుండా బయటి ప్రాంతాల నుండి వచ్చే వారికి సైతం ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుండి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వరకు అభివృద్ధి చెందామని, ఆధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ, మార్పులకు అనుగుణంగా మనల్ని మనం నవీకరించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ స్వయంకృషితో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**- ఎంజీఎం ఆసుపత్రిలో దివ్యాంగులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి**

వరంగల్, జిల్లా ప్రతినిధి మార్చి 9, తెలంగాణ పత్రిక



జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుదారుల సమక్షంలోనే చర్చించారు. ప్రజావాణిలో అందిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఒకే సమస్యపై దరఖాస్తుదారులు పదేపదే కార్యాలయాలకు రావాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని సూచించారు. ఏదైనా సమస్యను పరిష్కరించలేని పరిస్థితి ఉన్నట్లయితే దానికి గల కారణాలను దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే మహాత్మా గాంధీ మెమోరియల్ (ఎంజీఎం) ఆసుపత్రిలో దివ్యాంగుల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 113 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 46, జీడబ్ల్యూఎంసీకి సంబంధించినవి 21, ఇతర శాఖలకు చెందినవి 46 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖలో పెండింగ్ దరఖాస్తులు అధికంగా ఉన్న నేపథ్యంలో ఈ వారం ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత మండలాల తహసీల్దార్లను హాజరైయ్యారని, దరఖాస్తుదారులు తహసీల్దార్లతో నేరుగా ముఖాముఖి మాట్లాడే అవకాశం కల్పించడం వల్ల సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. ప్రజలు కూడా ఈ విధానాన్ని స్వాగతించారు.అదే విధంగా వృద్ధుల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖలు సమగ్ర ఫైలింగ్ నిర్వహించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, హౌసింగ్ పీడీ శ్రీవాణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డీసీఓ నీరజ, డీబీసీడీఓ పుష్పలతతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్**

అశ్వరావుపేట ఆర్ సి , మార్చి 9, తెలంగాణ పత్రిక.



జిల్లాలోని వసతి గృహ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సమగ్రంగా కల్పించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ములకలపల్లి మండలంలో పర్యటించిన కలెక్టర్, ములకలపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం మరియు మూకమామిడి గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధన పరిస్థితులను పరిశీలించారు. అలాగే వంటశాల, భోజనశాల, మరుగుదొడ్లు, ఆహార పదార్థాల నాణ్యత, పాఠశాల ఆవరణలోని పరిశుభ్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతపై ప్రత్యేకంగా ఆరా తీశారు. అనంతరం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి, పరీక్షల అనంతరం వారు ఎలాంటి కోర్సులు చదవాలని భావిస్తున్నారో తెలుసుకున్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని ఉన్నత విద్యలో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రీ ఫైనల్ పరీక్షలను కూడా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్న తీరు గమనించి, రాబోయే పబ్లిక్ పరీక్షలకు సమగ్రంగా సిద్ధం కావాలని విద్యార్థులకు సూచిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్ సమయంలో స్నాక్స్ అందించాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వారితో మాట్లాడి తెలుసుకున్న కలెక్టర్, వారు ఉపయోగిస్తున్న పుస్తకాలను పరిశీలించి రాత సామర్థ్యాన్ని కూడా పరిశీలించారు. క్రమశిక్షణతో చదువుతూ మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. తాగునీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఆర్.ఓ నీటి శుద్ధి కేంద్రాన్ని కూడా పరిశీలించి, నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని, వంట సమయంలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవడం ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులందరి బాధ్యత అని అన్నారు. వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమర్థంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి, ఎంఈఓ సత్యనారాయణ, ఎంపీడీవో, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ అశోక్, పాఠశాలల బోధన-బోధనేతర సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి తిర్మల్ గౌడ్



కామారెడ్డి ,మార్చ్ 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం అంతంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు చిట్టెడి సుధాకర్ రెడ్డిని దోమకొండ మాజీ జెడ్పిటిసి తిర్మల్ గౌడ్ పరామర్శించారు. ఇటీవల సుధాకర్ రెడ్డి తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతికి గల కారణాలు తెలుసుకొని ధైర్యంగా ఉండాలని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మర్రి శేఖర్, సీతారాం మధు, వళ్లకొండ సంజీవరెడ్డి ఉన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ప్లాస్టిక్ వ్యర్థాల నివారణ



మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 9:(తెలంగాణ పత్రిక):-

మాడుగుల పల్లి మండలం గండ్రోని గూడెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ బొబ్బిలి కావ్య శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం తెల్ల రేషన్ కార్డులు ఉచిత విద్యుత్తు ప్రతి పేదవాడికి అందే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావాలని వారు అన్నారు. గ్రామాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఒక దగ్గరే వేసి ప్రకృతి, పర్యావరణాన్ని, పరిరక్షించుకోవాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొనతం కళావతి, సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి సురేష్ కుమార్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# వైల్డ్ యాక్ట్ పేరుతో ఆదివాసులను తరలించే ప్రయత్నాలు ఆపాలి

**- సాగు భూములకు వేస్తున్న ట్రెంచ్‌లను నిలిపివేయాలి ఏఐటీఎఫ్**

కొత్తగూడెం ఆర్‌సి, మార్చి 09 తెలంగాణ పత్రిక



కొత్తగూడెం కలెక్టరేట్ ఎదుట ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటీఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. వైల్డ్ యాక్ట్ పేరుతో అడవుల్లో నివసిస్తున్న ఆదివాసి గుంపులను మైదాన ప్రాంతాలకు తరలించే ఆలోచనల ను ప్రభుత్వం, అటవీ శాఖ అధికారులు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఆదివాసులు సాగు చేసుకుంటున్న భూముల వద్ద వేస్తున్న ట్రెంచ్‌లను తక్షణమే నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఏఐటీఎఫ్ రాష్ట్ర నాయకుడు ఈసం కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఐటీఎఫ్ జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, రాష్ట్ర కన్వీనర్ సూర్ణపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా అడవుల్లో జీవనం కొనసాగిస్తున్న ఆదివాసీలను అటవీ శాఖ అధికారులు నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సాగు చేసుకుంటున్న భూముల వద్ద ట్రెంచ్‌లు వేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. అడవిలోని వన్యప్రాణులతో అన్యోన్యంగా జీవిస్తున్న ఆదివాసీలను అడవుల నుంచి బయటకు తరలించే ప్రయత్నాలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి భారత పౌరుడికి ఎక్కడైనా జీవించే హక్కు ఉందని, అయితే అటవీ శాఖ అధికారులు ఆదివాసీల హక్కులను ఉల్లంఘిస్తూ అడవుల నుంచి తరలించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జిల్లాలో గిరిజనేతరుల చేతుల్లో ఉన్న భూముల పై చర్యలు తీసుకోకుండా ఆదివాసుల పై ఒత్తిడి తీసుకువస్తున్నారని తెలిపారు. 1/70 చట్టం, పిసా చట్టం, అటవీ హక్కుల చట్టం ప్రకారం ఆదివాసీలకు హక్కులు ఉన్నప్పటికీ వారిని మనుషులుగా చూడకుండా వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. వన్యప్రాణుల సంరక్షణ పేరుతో తీసుకువచ్చిన వైల్డ్ యాక్ట్20 ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఆదివాసీలకు పూర్తి స్థాయి రక్షణ కల్పించాలని, సాగు భూముల వద్ద వేస్తున్న ట్రెంచ్‌లను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌని నాగేశ్వరరావు, కల్తీ వెంకటేశ్వర్లు, ముసలి సతీష్, సంధ్య, కోట నాగమణి, గణేష్, సురేష్, రాజు, కృష్ణ, ఉంగరావు, జోగారావు, మడమి రమేష్, బీమా తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి దయాకర్ రావు



దేవరుప్పుల, మార్చి 9 (తెలంగాణ పత్రిక):

మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు తాటి పెల్లి మహేష్ తండ్రి కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ఆయనతోపాటు కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధ్యత కుటుంబాన్ని ఆయన ఓదార్చారు. కార్యక్రమంలో మండల నాయకులు బి.ఆర్ స్ పార్టీ కుటుంబ సభ్యులు సర్పంచులు ఉపసర్పంచులు వార్డ్ నెంబర్స్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంటపై రైతులకు అవగాహన



కామారెడ్డి, మార్చ్ 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిబిపేట మండలంయాడారం గ్రామంలోని రైతు వేదికలో సోమవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ సౌజన్యంతో రైతులకు వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ పథకాల పైన ఆయిల్ ఫామ్ పంట పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే పట్టు పరిశ్రమ పైన కూడా రైతులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జ్యోతి గ్రామ సర్పంచ్ గొబ్బూరి సుధారాణి ఉద్యాన శాఖ అధికారి సంతోషిని భూపాల్ సంతోష్,రాజేష్, సెరికల్చర్ నాగేందర్, హిందుస్థాన్ యూని లివర్ కంపెనీ ప్రతినిధులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు అందజేత



నల్లబెల్లి మార్చి 9 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలంలోని నందిగామ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు చెట్టు పెల్లి సంజీవరావు స్థానిక మండల ఎడ్యుకేషన్ అధికారి అనురాధ సర్పంచ్ భూక్య భాస్కర్ ఆధ్వర్యంలో 25 మంది విద్యార్థులకు పరీక్ష పాడ్స్ , పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అనురాధ మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షలను ఎలాంటి ఒత్తిడి గురికాకుండా వ్రాయాలని మంచి ఫలితాలను తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాయికోడ్ లో ఈఫ్తార్ విందు

రైకోడ్ మండల్ తెలంగాణ పత్రిక : మార్చ్ 9:-



మండల కేంద్రమైన రాయికోడ్ లో బిఆర్ఎస్ నాయకులు మొట్లకుంట సంగమేశ్వర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఈఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో భిన్నత్వంలో ఏకత్వంగా ఈ పండుగలు జరుపుకోవాలని అన్నారు. కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండడం ముఖ్య ఉద్దేశంతో ఇఫ్తార్ విందు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతు ఒదన్నారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసాన్ని ఉపవాస దీక్షలో పాల్గొంటూ శాంతియుతంగా రంజాన్ నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేవెళ్ల విఠల్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరు శంకర్, మాజీవరం వైస్ చైర్మన్ తుకారం, గ్రామ ఉప సర్పంచ్ శివకుమార్, నాయకులు శంకర్ సెట్ ,విట్టల్ రావు కులకర్ణి, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లేశం,వార్డు మెంబర్లు ఆబేద్ అలీ,నర్సింలు, రాజు , రవి,నర్సింలు, సిద్దు స్వామి,మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ స్కూల్, స్పోర్ట్స్ విలేజ్ ఏర్పాటు చేయండి

- కేంద్రమంత్రికి విన్నవించిన స్థానిక ఎమ్మెల్యే

కామారెడ్డి ,మార్కెట్ 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో క్రీడల అభివృద్ధి కోసం ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ స్కూల్ / స్పోర్ట్స్ విలేజ్ ఏర్పాటు కోసం కామారెడ్డి పట్టణానికి ఆనుకొని ఉన్న సుమారు 300 ఎకరాల ఏర్పాటు చేయాలని ఇప్పటి వరకు ఉత్తరాది పంజాబ్ లో మాత్రమే స్పోర్ట్స్ విలేజ్ ఉందని అదే విధంగా దక్షణాది రాష్ట్రాలకు చెందిన తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయటానికి కేంద్ర యువజన వ్యవహారాలు ,క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయని సోమవారం దేశ రాజధాని డిల్లీ లో కలిసి వినతి పత్రం సమర్పించిన కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి తెలిపారు. యువ ప్రతిభను పెంపొందించడానికి జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో క్రీడా సంస్కృతిని ప్రోత్సహించ డానికి కామారెడ్డి జిల్లాలో సమగ్ర క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయవలసిన తక్షణ అవసరాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకెళ్ళనని, ఈ విషయం లో, స్పోర్ట్స్ స్కూల్ / స్పోర్ట్స్ విలేజ్ ఏర్పాటు కోసం కామారెడ్డి పట్టణానికి ఆనుకొని ఉన్న సుమారు 300 ఎకరాల తగిన ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేయాలని వారి దృష్టికి తీసుకురావడం జరిగిందని, ప్రతిపాదిత స్పోర్ట్స్ స్కూల్ సౌకర్యం వల్ల క్రీడా అభివృద్ధికి ప్రత్యేక కేంద్రంగా, నివాస శిక్షణ, కోచింగ్, హాస్టళ్లు, ఆట స్థలాలు, ఇండోర్ స్టేడియంలు మరియు బహుళ క్రీడా విభాగాలకు అనుబంధ మౌలిక సదుపాయాలను అందిస్తుందనీ, దీని ద్వారా గ్రామీణ మరియు పట్టణ యువత క్రీడలలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహిస్తుందనీ తెలిపారు. కామారెడ్డి జిల్లా నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, పెంపొందించడం, శాస్త్రీయ శిక్షణ , ఆధునిక శిక్షణ సౌకర్యాలను అందించడం ద్వారా రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం కోసం అవకాశాలను సృష్టించడం జరుగుతు ఒదని అన్నారు. విద్యార్థుల శారీరక, మానసిక మరియు సామాజిక అభివృద్ధికి దోహదపడుతుందనీ, తెలంగాణ క్రీడా పర్యావరణ వ్యవస్థలో కామారెడ్డి జిల్లా పాత్రను పెంచుతుందనీ అన్నారు. కామారెడ్డి పట్టణానికి భూమి దగ్గరగా ఉన్నందున మెరుగైన కనెక్టివిటీ మరియు విద్యా మరియు నివాస సౌకర్యాలతో భూమిని గుర్తించిన తర్వాత, సంబంధిత క్రీడా అభివృద్ధి పథకాల కింద ఆమోదం మరియు నిధుల కోసం అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపిస్తామని అన్నారు. అందువల్ల సాధ్యాసాధ్యాల అంచనా కోసం వీలైనంత త్వరగా ప్రక్రియను ప్రారంభించాలని మరియు తదుపరి చర్య కోసం ప్రభుత్వానికి వివరణాత్మక నివేదికను సమర్పించాలని కేంద్ర యువజన, క్రీడా శాఖ మంత్రిని కలిసి విన్నవించినట్టు తెలిపారు.

## పార్టీ ఫిరాయించిన ప్రజాప్రతినిధికి ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు

- మహిళా దినోత్సవ ఫ్లెక్సీల తొలగింపుపై బీఆర్ఎస్ సీనియర్ నేత బొబ్బ నవతారెడ్డి ధ్వజం
- ప్రజా సమస్యల కంటే.. విపక్షాలపై కక్షసాధింపుపైనే ప్రజాప్రతినిధికి మక్కువ ఎక్కువ..
- మహిళా అధికారుల సమక్షంలోనే మహిళా నాయకురాళ్ల అరెస్టులు సిగ్గుచేటు!..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చి 09,(తెలంగాణ పత్రిక)



బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి, నైతికంగా దిగజారి పార్టీ ఫిరాయించిన ప్రజాప్రతినిధి అరాచకాలు శృతి మించుతున్నాయని బిఆర్ఎస్ శేరిలింగంపల్లి నాయకులతో కలిసి బొబ్బ నవత రెడ్డ్ తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాప్రతినిధి కక్షసాధింపు చర్యల కు జీహెచ్ఎంసీ, పోలీస్ అధికారులు వంతపాడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన పరిణామాలపై వారు పత్రిక ప్రకటన విడుదల చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేసిన శుభాకాంక్షల ఫ్లెక్సీలను రాజకీయ కక్షతో తొలగించడం దారుణం అన్నారు. కనీసం మహిళా దినోత్సవం ముగిసేవరకైనా ఉంచాలని ప్రాధేయపడినా వినకుండా, అధికార పార్టీ కనుసన్నల్లో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. నియోజకవర్గంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారంపై లేని శ్రద్ధ, ఫ్లెక్సీలు పీకించడం మీద ఉండటం అధికారుల అహంకారానికి నిదర్శనం.

ప్రజావాణి రోజునే ప్రజాస్వామ్య ఖూనీ

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ గోడు చెప్పుకోవడానికి వస్తే, అధికారులు వారికి అందుబాటులో ఉండాల్సింది పోయి.. అధికార పార్టీ కి భజన చేస్తూ గంటల తరబడి సమీక్షల పేరుతో కాలక్షేపం చేశారు. ఈ అన్యాయంపై వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన మమ్మల్ని కనీసం లోపలికి రానివ్వకుండా పోలీసులను ఉసిగొల్పి దౌర్జన్యంగా అరెస్టు చేయించడం సిగ్గుచేటు.

మహిళా అధికారుల మౌనం ఆత్మవంచన

జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ గారు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన గారు ఇద్దరూ బాధ్యతాయుతమైన మహిళా అధికారులే. తమ కళ్లముందే తోటి మహిళా నాయకురాళ్లపై పోలీసులు తోపులాటలకు దిగుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వారి నైతికతకే వదిలేస్తున్నాం. అధికార పార్టీకి కొమ్ముకాస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కడం అధికారులకు శ్రేయస్కరం కాదు. అదే విధంగా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన ఎమ్మెల్యే గాంధీకి, ఆయన అడుగులకు మడుగులొత్తుతున్న అధికారులకు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. అక్రమ అరెస్టులతో మా పోరాటాన్ని ఆపలేరని బొబ్బ నవతారెడ్డి స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమశీ లో బొబ్బ నవత రెడ్డి తో పాటు కలిడింది రోజా, రాయల కార్తీక్,పొట్ట నరేందర్ యాదవ్, పర్నంది శ్రీకాంత్, పర్నంది శ్రీకాంత్,సంగా రెడ్డి, సంతోష్ రెడ్డి,శరీనా మొదలగు వారు పోలీస్ లు అరెస్ట్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌస్, ప్రకాశ్, ప్రమోద్, మల్లరెడ్డి, అల్లావుద్దీన్, రాజు బిఆర్ ఎస్ వి, మజీద్, చందర్ రావు,అనంత రెడ్డి, గణేష్ రెడ్డి, జనార్దన్ గౌడ్, నగేష్ రెడ్డి, చందు, రాజశేఖర్, జెస్వంత్, గౌతమ్, జీతయ్య, శభనా, సునీత, మొదలగు మహిళలు, కార్యకర్తలు 200 మంది పాల్గొన్నారు..



## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ నర్సరీ సందర్శన





భిక్కనూరు మార్చి 09 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలంలోని అంతంపల్లి గ్రామ పరిధిలో గల నర్సరీ మొక్కల పెంపకం పరిశీలించారు, అక్కడ పెరుగుతున్న మొక్కల స్థితిగతులను క్షుణంగా పరిశీలించారు అనంతరం రిజిస్టర్లను తనిఖీ చేసి ఎన్ని మొక్కలు ఉన్నాయని ఎన్ని పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని వివరాలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో నర్సరీల పాత్ర అత్యంత కీలకమని మొక్కల పెంపకంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన సహించేది లేదని హెచ్చరించారు, "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లక్ష్యాలను చేరుకోవాలంటే నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు, వేసవి దృశ్య మొక్కలకు నీటి ఎద్దడి కలగకుండా చూడాలని నర్సరీ నిర్వహణలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు, అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల వద్దకు వెళ్లి పనులను పరిశీలించారు, నిర్మాణంలో ఉన్న గోడల నాణ్యతను ఉపయోగిస్తున్న మెటీరియల్స్ ను పరిశీలించారు, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు, ఇండ్ల త్వరగా పూర్తయితేనే పేదలకు నీడ దొరుకుతుందని అందుకే పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు, బిల్లుల చెల్లింపులో ఆలస్యం జరగకుండా చూడాలని లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు సాంకేతిక సలహాలు అందించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి,తాసిల్దార్ సునీత, డిప్యూటీ తాసిల్దార్ సంతోషి, మండల ఆర్ఐ కే బాలయ్య, మండల విద్యాధికారి రాజ్ గంగారెడ్డి, హౌసింగ్ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్ మంజుల సంజీవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింగరేణి సులబ్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్ సౌకర్యాలు అమలు చేయాలి

**– ఆర్జీ2 డీజీఎంకు వినతిపత్రం అందజేసిన సులబ్ వర్కర్స్ యూనియన్**

కొత్తగూడెం ఆర్‌సి, మార్చి 09 తెలంగాణ పత్రిక

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న సులబ్ కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, వీడిఏ, ఏరియర్స్, ఇన్సూరెన్స్ వంటి చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆర్జీ 2 డీజీఎం అరవిందరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. అశోక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో సుమారు 20,013 మంది సులబ్ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. సమాజంలో ఎంతో కష్టమైన పనులు చేస్తున్నప్పటికీ ఇతర విభాగాల్లో ఉన్న కార్మికులకు ఇచ్చే హక్కులు, సౌకర్యాలు వీరికి అందడం లేదని అన్నారు. యాజమాన్యం వీరిని రెండో తరగతి పౌరులుగా చూస్తోందని ఆరోపించారు. సులభ్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ పేరిట పనిచేస్తున్న ఈ కార్మికులకు ఇప్పటికీ పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, ఇన్సూరెన్స్, ఉచిత వైద్యం, వీడిఏ, ఏరియర్స్ వంటి చట్టబద్ధ హక్కులు అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఈ సమస్యలపై యూనియన్ తరఫున అనేకసార్లు డైరెక్టర్లు, స్థానిక యాజమాన్యానికి వినతిపత్రాలు అందజేసి ఆందోళనలు నిర్వహించినప్పటికీ ఇప్పటివరకు తగిన న్యాయం జరగలేదని తెలిపారు. అందువల్ల యాజమాన్యం ఈ



విషయాలను వెంటనే పరిశీలించి సులబ్ కార్మికులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. లత, కే. వెంకటమ్మ, సరోజన, మల్లేష్, ఏ. రమేష్, స్వప్న, రాజేశ్వరి, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యాలను నాశనం చేస్తున్న ఫార్మా కంపెనీలు మా ప్రాంతంలో స్థాపించవద్దు

**– గ్రామ సభలో తీర్మానం చేసిన కాచాపూర్ గ్రామస్తులు**

కామారెడ్డి, మార్చ్ 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంకాచాపూర్ గ్రామ ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం గ్రామ పాలకవర్గం గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయాన్ని మరోసారి ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం. ఫిబ్రవరి 18వ తేదీన నిర్వహించిన గ్రామసభలో కాచాపూర్ గ్రామ సర్పంచ్, వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలందరూ కలిసి మా ప్రాంతంలో వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, భూగర్భ కాలుష్యం కలిగించే ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయకూడదని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ప్రస్తుతం ఎంఎస్ఎన్ కంపెనీ ద్వారా జరుగుతున్న వాయు మరియు నీటి కాలుష్యం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే పరిస్థితి మళ్లీ రాకుండా ఉండేందుకు కొత్తగా ప్రతిపాదిస్తున్న ఫ్యూజన్ హెల్త్ కేర్ కంపెనీ, జెన్ అడ్వాన్స్డ్ కంపెనీ మరియు వేదా కంపెనీలకు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఈరోజు కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కాచాపూర్ గ్రామ పాలకవర్గం మరియు గ్రామ ప్రజల తరపున అధికారులకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. మా ప్రాంతంలో



పర్యావరణాన్ని కాపాడే అభివృద్ధి కావాలి గాని, ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేసే ఫార్మా కంపెనీలు వద్దని స్పష్టంగా తెలిపినప్పటికీ బలవంతంగా కంపెనీలు ఏర్పాటు చేయడం అధికారులకు తగదని విషయంలో ఎంతటికైనా తాను పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.

# రెడ్డి బిజినెస్ గ్రూప్ 2026 నూతన సంవత్సర డైరీలను అందజేసిన జిల్లా అధ్యక్షులు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి

తెలంగాణ పత్రిక మార్చి 9

ఖమ్మం పట్టణంలో రెడ్డి బిజినెస్ గ్రూప్ జిల్లా అధ్యక్షులు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్తలు దగ్గుల మాధవరెడ్డి మరియు యాచావారపు శ్రీకాంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రెడ్డి బిజినెస్ గ్రూప్ 2026 నూతన సంవత్సర డైరీలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రెడ్డి బిజినెస్ గ్రూప్ కార్యకలాపాలు, లక్ష్యాలు మరియు భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించారు. రెడ్డి బిజినెస్ గ్రూప్ ఫౌండర్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి ఆలోచనల మేరకు రెడ్డి వ్యాపారవేత్తలందరూ ఒక వేదికపైకి వచ్చి పరస్పరం సహకరించుకుంటూ తమ తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని ఈ సంస్థ ఏర్పాటయ్యిందని తెలిపారు. రెడ్డి బిజినెస్ గ్రూప్ ప్రధాన లక్ష్యం రెడ్డి వ్యాపారవేత్తల మధ్య ఐక్యతను పెంపొందించడం, ఒకరికొకరు సహకరించుకుంటూ వ్యాపార రంగంలో ముందుకు సాగడం, కొత్త అవకాశాలను సృష్టించడం అని ఆయన పేర్కొన్నారు. వ్యాపారవేత్తలు పరస్పరం సమాచారాన్ని పంచుకోవడం, కొత్త వ్యాపార అవకాశాలను తెలుసుకోవడం, ఒకరికి ఒకరు తోడ్పాటు అందించడం ద్వారా తమ వ్యాపారాలను మరింత విస్తరించుకోవచ్చని తెలిపారు. అలాగే యువ వ్యాపారవేత్తలను ప్రోత్సహించడం, కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి మార్గదర్శనం చేయడం, వ్యాపార రంగంలో ఉన్న సవాళ్లను కలిసి ఎదుర్కొనడం వంటి లక్ష్యాలతో రెడ్డి బిజినెస్ గ్రూప్ ముందుకు సాగుతోందని తెలిపారు. భవిష్యత్తులో రెడ్డి బిజినెస్ గ్రూప్ ఆధ్వర్యంలో వ్యాపార సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి



ఉపయోగపడే విధంగా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దగ్గుల మాధవరెడ్డి మరియు యాచావారపు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, రెడ్డి బిజినెస్ గ్రూప్ ద్వారా వ్యాపారవేత్తల మధ్య మంచి సమన్వయం ఏర్పడుతుందని, ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు సాగడానికి ఇది మంచి వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. అలాగే ఈ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కి అభినందనలు తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పారిశుద్ధ్య మహిళా కార్మికులకు సన్మానం






తెలంగాణ పత్రిక మార్చ్ 9

పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ షీ టీమ్స్ మరియు ఉమెన్ సేఫ్టీవింగ్ ఖమ్మం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోగల 15 మంది మహిళా పారిశుధ్య కార్మికులకు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీం ఇన్చార్జి ఇన్స్పెక్టర్ శివ నాగుల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవం నాడు మహిళా కార్మికులను సత్కరించడం చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు ప్రతి ఒక్క పౌరుడు కూడాను బాధ్యతతో మహిళలను గౌరవించి వారి అభిప్రాయాలకు విలువనివ్వాలని పారిశుధ్య కార్మికులు చేసే సేవలు ఎనలేనివని కొనియాడారు. కార్మికుల యొక్క కష్టాలను గుర్తించి ప్రతి ఒక్కరు కూడా పరిశుభ్రత పాటిస్తే వీధులు మాత్రమే కాదు మనం ఉంటున్న పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంటాయని తద్వారా అందరం ఆరోగ్యం వంతులుగా జీవించవచ్చని హితవు పలికారు. రెండవ డివిజన్ వార్డు కౌన్సిలర్ ఏనుగు స్వరూప మాట్లాడుతూ మహిళలు ఆడపిల్లలను గౌరవించి వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించిన నాడే నిజమైన మహిళా దినోత్సవం అని అన్నారు. ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో మహిళలపై ఆడపిల్లలపై అనేక రకాల ప్రకృత్యాలు జరుగుతున్నాయని గృహహింస పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు కావున పౌరులందరూ బాధ్యతతో మెలగాలని సమసమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం నందు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాయుడు, ఏ హెచ్ టి యు బాధ్యులు భాస్కర్, ఎయిడ్ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ వి రాజేష్ షీ టీమ్స్ రుక్మిణి శోభారాణి సౌజన్య కిరణ్ , స్థానిక నాయకులు ఏనుగు మహేష్ , సుజాత, డాక్టర్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి మెడలో నుండి బంగారు పుస్తెలతాడు అపహరణ..




వీణవంక ప్రతినిధి, మార్చి 9 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామంలో ఉదయం 4:45 నిమిషాలకు నార్ల కమలమ్మ (70) వృద్దురాలు ఇంట్లో ఉండగ గుర్తు తెలియని దొంగలు ఇంట్లోకి ప్రవేశించి ఆమె మెడలోని రెండున్నర తులాల బంగారు పుస్తెలా త్రాడు తెంపుకొని ఎత్తుకు పోయినారని అట్టి బంగారు విలువ 80,000 రూపాయలు ఉంటుందని, శ్రీరాములపేట గ్రామ సర్పంచ్ ద్వారా సమాచారం అందుకుని వెంటనే జమ్మికుంట రూరల్ సిఐ కే లక్ష్మీనారాయణ, వీణవంక ఎస్సై అవుల తిరుపతి సంఘటన స్థలానికి వెళ్లి పిర్యాది ఇంటివద్దనే దరఖాస్తు తీసుకొని ఆన్ సైట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి వెంటనే ఎఫ్ ఐ ఆర్ కాఫీ ఫిర్యాదురాలికి అందచేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

# యువకుడు అదృశ్యం కేసు నమోదు.

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 09:



యువకుడు అదృశ్యమైన ఘటన కోటగిరి మండలంలోని కొత్తపల్లిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కొత్తపల్లి గ్రామానికి చెందిన పుప్పల సాయిలు (27) అనే యువకుడు హోటల్ వరకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటిలో నుంచి బయటకు వెళ్ళాడు కానీ సమయం దాటుతున్న తిరిగి రాలేదు దీంతో గ్రామంలో ఎంత వెతికినా ఆచూకీ దొరకలేదు దీంతో స్థానిక కోటగిరి పోలీస్ స్టేషన్లో అదృశ్యమైన వ్యక్తి యొక్క తండ్రి పుప్పల ఓడ్డెయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సునీల్ తెలిపారు.

# మంజూరైన దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలి కలెక్టర్‌కు వినతి





తెలంగాణ పత్రిక మార్చి 9

ఖమ్మం: గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2023లో ఖమ్మం నియోజకవర్గంలో మంజూరు చేసిన దళిత బంధు పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ కలెక్టర్ కి దరఖాస్తు సమర్పించారు. ఎన్నికల కోడ్ సమీపించడం వల్ల అప్పట్లో మంజూరైన దళిత బంధు నిలిచిపోయిందని తెలిపారు. ప్రస్తుతం సుమారు 150 దళిత కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని గుర్తు చేశారు. ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో ఇలాంటి పరిస్థితి రావడం చాలా బాధాకరమని అన్నారు. జిల్లాలో దళిత ఉపముఖ్యమంత్రి ఉన్నప్పటికీ దళితుల పట్ల నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పరిపాలనలో దళితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన 150 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఎస్సీ కార్పొరేషన్‌లో ఉన్న నిధులను ఈ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ 150 మంది లబ్ధిదారుల జాబితాలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న దళిత కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దళిత బంధు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ ఆరెంపుల వీరభద్రం జై భీమ్ నారమళ్ళ పై విధంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెమలి కిషోర్, మాతంగి అనిల్, కోడి రెక్కల ఫ్రాన్సిస్, గండమల సంగయ్య, కుమ్మరి వెంకటేశ్వర్లు, బాసిపొంగు వెంకటేశ్వర్లు, సిలుమూరు కోటి, ఎడెల్లి బిక్షం, రవి తదితరులు పాల్గొన్నారు.